లలిత కోకిల
అగరు వత్తులు
వాడండి
ఎల్లప్పుడు వాడుటకు అనువైనవని పేరుగాంచినవి
ఎన్.కె.సుబ్బయ్యచెట్టి & సన్సు,
బెంగుళూరు-2.

Regd. No M. 1118

సంపుటం [illegible] నెం. 221

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

ఆదివారం 14-11-1960 x x THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 నయాపైసలు

2 GOOD LIFCO BOOKS!

లిటిల్ లిఫ్‌కో డిక్షనరీ (ఇంగ్లీష్-ఇంగ్లీష్-తెలుగు)
• 628 పేజీలు
• వెల రు. 3.50
• పోస్టుద్వారా రు. 4.65

లిఫ్‌కో ఆంగ్ల స్వబోధిని (తెలుగులో)
• 504 పేజీలు
• వెల రు. 3.00
• పోస్టుద్వారా రు 4.00

LIFCO, Madras-17; Damodaram & Co, Appah Bldgs., Madras-1; Venkatrama & Co, Vijayawada & Branches; and Higginbothams, Rly. Stalls.

అమెరికా సహాయంతో హైదరాబాదులో విశ్వకిరణాలపరిశోధన

మార్చి, ఏప్రిల్ నెలల్లో 40 బెలూన్ల ప్రయోగానికి కార్యక్రమం తయారు

ప్రత్యేక పరిశోధక సంస్థను నిర్మించే అవకాశం

న్యూఢిల్లీ, నవంబరు 13: వచ్చే మార్చి, ఏప్రిల్ నెలల్లో హైదరాబాద్‌లో జరిగే బెలూన్ ప్రయోగానికి అమెరికా సహకారము స్వీకరించుటకు భారతప్రభుత్వమువారు అంగీకరించారు.

అమెరికా వైమానికదళము, అమెరికా అణుశక్తి కమిషన్, కేంద్ర రక్షణ మంత్రిత్వము, భారత అణుశక్తి కమిషన్, వాతావరణ పరిశీలన శాఖవారు ఈ ప్రయోగాత్మక పథకముతో సహకరిస్తున్నారు.

విశ్వ కిరణములను గురించి, వాయువేగాన్ని గురించి వాతావరణ పరిస్థితులను గురించి తగిన శాస్త్రీయ సమాచారాన్ని సంపాదనచేసే నిమిత్తం ఈ రెండుజేశాలు కలిసి దాదాపు 40 బెలూన్‌లను ఎగురవేయగలవని తెలుస్తున్నది.

ప్రస్తుతము ఈ కార్యక్రమం వివరాలను గురించి చర్చలు జరుగుతున్నవి. శ్రీ భాభా అధ్యక్షుడుగా ఒక ఉన్నత సంఘం కూడా ఏర్పడింది. ఇందులో భారత ప్రభుత్వ ప్రతినిధులు, అమెరికా ప్రభుత్వ ప్రతినిధులు, శాస్త్ర పరిశోధన సంస్థ ప్రతినిధులు సభ్యులుగా వున్నారు.

హైదరాబాద్‌లో ఈ సందర్భములో పరిశోధన కేంద్రాన్ని నిర్మించాలని నిశ్చయించారు. త్వరలోనే ఈ నిర్మాణం జరుగుతుంది. ఈ పరీక్షలకు అవసరమైన శాస్త్రీయ పరికరాలను అమెరికా విమాన శాఖవారు సరఫరా చేస్తారు.

బెలూనుల వ్యాసము 60 నుంచి 90 అడుగులవరకు వుంటుంది. వాయుశక్తి చేత వీటిని పడిపిస్తారు. ఇవి దాదాపు 10 వేల అడుగుల ఎత్తువరకు పోగలవని తెలుస్తున్నది. వీటిబరువు పరికరాలతో 800 పౌనులు మొదలు 200 పౌనుల వరకు వుండవచ్చు ఈ పరీక్షలలో 16 మంది అమెరికా శాస్త్రవేత్తలు పాల్గొంటారు.

హైదరాబాద్‌ను ఈబెలూను పరీక్షలకు కేంద్రముగా ఎంచుకొనుటకు అక్కడ వాతావరణ పరిస్థితులే కారణమని తెలుస్తున్నది ఇక్కడి వాతావరణ పరిస్థితులు ఈపరీక్షలకు ఎంతో తగ్గి వున్నాయని శాస్త్రజ్ఞులు భావిస్తున్నారు.



రాష్ట్రపతి భవనంలో జరిగిన గవర్నర్ల సమావేశానికి డా॥ రాజేంద్రప్రసాద్ ప్రారంభోత్సవం జరిపారు. ఉపరాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్, ప్రధాని నెహ్రూ కూడా హాజరైనారు.

'చాచా 'నెహ్రూ' ఛలాకి

బాలలకు ఆదర్శంగా వుండాలని ఉద్బోధ

న్యూఢిల్లీ, నవంబర్ 12: "71 సంవత్సరాలవచ్చినా "చాచా నెహ్రూ" ఎంత చలాకిగా ఉన్నారో చూడండి. బాలలూ మీరు కూడా ముచ్చటలాడుతారు. అప్పుడు బాబాను ఆదర్శంగా గ్రహించి చలాకిగా ఉండాలి" అంటూ రైల్వేమంత్రి శ్రీ జగజీవనరాం నేడు బాలలను ఉద్బోధించారు.

అంతర్జాతీయ బాలల దినోత్సవం ప్రధాని నెహ్రూ జన్మదినోత్సవం సందర్భంగా ఢిల్లీరాష్ట్ర బాల్కంజిబారీ వారిచే ఏర్పాటు చేయబడిన మూడు రోజుల బాలల ఉత్సవానికి నేడు ప్రారంభోత్సవం చేస్తూ శ్రీ జగజీవనరాం భారతప్రధాని శ్రీ నెహ్రూకు బాలల ఎడలగల అవ్యాజానురాగాన్ని వివరించారు.

ముఠాలు వద్దంటూనే ముఠాధోరణిలో ఆలోచన

పళ్లంరాజు వైఖరిపై శ్రీ ఏ. సి. విమర్శ

("ఆంధ్రపత్రిక ప్రతినిధి)

నెల్లూరు, నవంబరు 13: శ్రీ పళ్లంరాజు ఇంకా ముఠాలకు అతీతంగా పనిచేయక పోతున్నారని, ఆయన అట్లా పనిచేయగలరని కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సంజీవరెడ్డి ఆశించినారని, అయితే పత్రికలలో ఆయన చేస్తున్న ప్రకటనలను చూస్తే ఆయన కాంగ్రెస్ అధ్యక్షుడు ఆశించిన విధంగా వ్యవహరించలేక పోతున్నట్లు తేటతెల్లం అవుతున్నది." అని శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి నిన్న పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ స్పష్టం చేశారు.

శ్రీ సుబ్బారెడ్డి ఇంకా యిట్లన్నారు: ముఠాలు పనికిరావని, అవి వుండనేకూడదని శ్రీ పళ్లంరాజు అంటున్నారు. కాని తిరిగి ఆయనే ఒక ముఠాలోంచి 12 మందిని, మరో ముఠాలోంచి ఇంకో 12 మందిని తీసుకుంటానని, తాను స్వయంగా మరో 12 మంది తటస్థులనుగూడా ఎంచుకుంటానని అంటున్నారు. ముఠాలు వుండనేకూడదంటూ, ఈ ఆలోచనను ఇట్లా చేయడం ఏమిటో నాకు అర్థం కాకుండా వుంది. అసలు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ సంఘంలో తటస్థులంటూ ఎవరున్నారు అని నా అనుమానం. శ్రీ పళ్లంరాజుకు అటువంటి తటస్థుడు ఒక్కడైనా లభిస్తాడా అనే ఆశ్చర్యపడుతున్నాను. అదీగాక శ్రీ పళ్లంరాజు వారు "స్వంతి మనుష్యులు" అంటున్నారు. ఈ మాటల్లో "స్వంతం" అంటే ఏమిటో నాకు అర్థంకాకుండా వుంది. ఈ స్వంతి మనుష్యులను ఆయన కార్యదర్శులుగా వేసుకుంటారట.

"కాంగ్రెస్ అధ్యక్షుని దగ్గరనుంచి తనకు అనుకూలమైన ప్రత్యుత్తరం రాని పక్షంలో అధిష్టానవర్గం దగ్గరకు పోతానని శ్రీ పళ్లంరాజు అంటున్నారు.

ఇది శ్రీ నీలం సంజీవరెడ్డి, శ్రీ నల్లతమ్మరెడ్డి వ్యవహారంలాగా వుంది. శ్రీ నల్లతమ్మరెడ్డి ఈమధ్య ఎన్నికలసంఘం విషయమై ఏర్పడ్డ వివాదంలో కాంగ్రెస్ అధ్యక్షుణి కోదని వాళ్ళవర్గం దగ్గరకు పోయారు. ఇప్పుడు శ్రీ పళ్లంరాజు అలోచనగూడా అటా గేవుంది.

ఇప్పుడు రాష్ట్ర కాంగ్రెస్ కార్యవర్గంలో అన్ని వర్గాలకు ప్రాతినిధ్యం వుంది. దాన్ని శ్రీ పళ్లంరాజు కదుపుతా నంటున్నారు. అందువల్లనే ఈయన ఒక మూరాలో చేరిపోయినట్లు అర్థం అవుతున్నది. అదీకాక, రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుపదవిని స్వీకరించడం విషయంలో ఈయన చేస్తున్న ఆలస్యం అంతా అధికార పక్షంవారికి బలాన్ని చేకూరుస్తున్నది. నిజంగా శ్రీ పళ్లంరాజుకు వికసితత్వంలోను, పరిపాలనా శ్రేయస్సులోను నమ్మకమే వుంటే, ఆయన ఈ విషయంలో ఇట్లా వ్యవహరించకుండా వుండేవాడే.

రాష్ట్రంలో పరిస్థితులు చర్కబడేట్లు చూడవలసిన బాధ్యత శ్రీ సంజీవరెడ్డి మీదనూడా వుంది. ఒకటి ఆయన ఈ రాష్ట్రం మాజీ ముఖ్య మంత్రి. రెండు, రాష్ట్రంలో కాంగ్రెసుపార్టీలో విభేదాలు లేకుండా చేయడం ఆయన బాధ్యత మూడు, రాష్ట్రంలో పరిపాలనా వ్యవహారం సవ్యంగా జరిగేట్లు దారితీయవలసివుంది.

"ఇప్పుడు ప్రభుత్వం మురాతిత్వాల మీద నడుస్తోంది. సహకార సంస్థలలో అధికారపక్షంవారు తమ మురాకు చెందిన వారినే వేస్తున్నారు. తిరుపతి శాసన సభలో నియోజకవర్గాలు కూడా ఇట్లా మురాతిత్వాలను అనుసరించే జరుగుతున్నాయి. కొన్ని జిల్లా పరిషత్తుల సెలక్షన్ కమిటీలను పెంచడం విషయం గూడా ఇట్లా జరుగుతోంది. ఐక్య సంఘటనవారు ప్రస్తుతం నడుపుతున్న జిల్లా పరిషత్తుల పట్ల ఈ విధానాన్ని ప్రభుత్వం ముఖ్యంగా అనుసరిస్తున్నది.

"ఈవిధంగా రాష్ట్రంలో పరిస్థితులు నానాటికి అధ్వాన్నమై పోతున్నాయి. పరిపాలనా సౌష్టవం తగ్గుతోంది.

పశ్చిమబెంగాల్ మంత్రి మృతి

కలకత్తా, నవంబర్ 13: పశ్చిమ బెంగాల్ అటవీశాఖమంత్రి శ్రీ హేమచంద్రనాస్కర్ నేటి ఉదయం కలకత్తాలోని స్వగృహంలో మరణించారు. వయస్సు 70 యేండ్లు. శ్రీ నాస్కర్ గత కొద్దిదినాలుగా శ్వాసకోశసంబంధమైన జబ్బుతో బాధపడుతున్నారు.

ఆసియా ఆఫ్రికా దేశాలలో స్వాతంత్ర్యోద్యమాలఅణచివేత

—అమెరికాపై ఆరోపణ

బీరుట్, నవంబర్ 13. "ముడిపదార్థాలు పుష్కలంగావున్న, యుద్ధతంత్ర రీత్యా విలువగల దేశాలలోని విమోచనోద్యమాలను అణచివేసి వాటిని వలస రాజ్యాలుగా చేసే ప్రయత్నాలలో అమెరికా జోక్యం చేసుకుంటున్నదని' ఆఫ్రికా ఆసియాదేశాల పమైక్యతాభివృద్ధి సాధన కార్యవర్గం ఆరోపించింది

ప్రపంచ సమస్యలపై చేసినతీర్మానాలను కార్యవర్గము విడుదల చేస్తుంది.

ఆఫ్రికా విమోచనోద్యమాలకు నిధుల విరాళ మిచ్చేందుకు గత సంవత్సర సమావేశంలో చేసిన నిర్ణయాలను అమలు జరుపవలసిందిగా ఆసియా ఆఫ్రికా పమైక్యాభివృద్ధి సాధక సంఘంతీర్మానించింది

సామ్రాజ్య వాదశక్తులపై వీరోచిత పోరాటం సాగించినందుకు క్యూబా ప్రజలను పైసంఘం అభినందిస్తూ క్యూబా ప్రజను ఆసియా ఆఫ్రికాదేశాల ప్రజలందరూ బలపరచాలని కోరింది.

"బడుగుదేశాల ప్రజలకు దీర్ఘకాలిక ఋణాలక్రింద సహాయం చేసేందుకు అంతర్జాతీయవిధిని ఏర్పాటు చేయాలి ఆఫ్రికాలో సామ్రాజ్యవాదుల సైనిక స్థావరాలన్నిటిని రద్దుపరచాలి." అని తీర్మానించింది.

సమితిద్వారా కాంగోలో జోక్యం కల్పించుకొన్నందుకు, నిరాయుధీకరణ మార్గాన్ని వ్యతిరేకించి ప్రచ్ఛన్న యుద్ధాన్ని బలపరుస్తున్నందుకు అమెరికాను పైసంఘం ఖండించింది

వలసరాజ్య తత్వాన్ని సంబంధించి రూపుమాపాలన్న రష్యా ప్రతిపాదనలను సమితి అంగీకరించాలని కోరింది.

ఆసియా గవర్నరు

పదవీ స్వీకారం

షిల్లాంగ్, నవంబరు 12: జనరల్ శ్రీ నగేష్ సెలవుకాలంలో ఆసియా గవర్నరుగా నియుక్తుడైన శ్రీ విష్ణు సహాయ్ నేటి సాయంత్రం పదవీ స్వీకారం చేశారు.

రాజభవన్‌లోని దర్బార్ హాలులో ప్రముఖుల సమక్షంలో (హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. పి. సిన్హా శ్రీ సహాయ్‌చేత పదవీ ప్రమాణం చేయించారు.

ముఖ్యమంత్రి శ్రీ బి. పి. చాలిహా శ్రీ సహాయ్‌కి స్వాగతం పలుకుతూ, సరిహద్దున వున్న ఈ రాష్ట్రం అనేక సమస్యలను ఎదుర్కొంటున్నదని, వీటిని పరిష్కరించటానికి దృఢసంకల్పం, స్థైర్యం అవసరమనీ, అపార అనుభవం కల శ్రీ సహాయ్ శాంతి సౌభాగ్యాలు సాధించడంలో రాష్ట్రప్రభుత్వాన్ని సరియైన దారిలో నడపగలరని ఆశిస్తున్నామనీ అన్నారు

శ్రీ సహాయ్ సమాధానమిస్తూ, ముఖ్యమంత్రి, ఆయన సహచరులు సహాయంతో తాము ఈరాష్ట్రానికి ఎంతోకొంత సేవ చేయగలమని ఆశిస్తున్నామన్నారు.

సమితులకు పరిషత్తులకు ప్రత్యేక ఇంజనీరింగ్ శాఖ

ప్రభుత్వం మంజూరు: జిల్లాకు ఇద్దరేసి అసిస్టెంటు ఇంజనీర్ల నియామకం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 13: పంచాయతీలు, పంచాయతీ సమితులు, జిల్లాపరిషత్తుల తాలూకు నిర్మాణములను కొనసాగించే నిమిత్తము ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమువారు "స్థానికపాలన ఇంజనీరింగ్‌శాఖ, స్థానికపాలన సబార్డినేటు సర్వీసు" అనే పేరుతో రెండు ఇంజనీరింగ్ విభాగాలను ఏర్పాటు చేయాలని నిశ్చయించారు.

అధికార వికేంద్రీకరణ అనంతరం ఏర్పడిన ఈ సంస్థలలో నిర్మాణాలు మరుగుగాసాగే నిమిత్తము ప్రభుత్వమువారు ఈ ఏర్పాటుచేయ నిశ్చయించినట్లు ప్రణాళికల మంత్రి శ్రీ రంగారెడ్డి నేడు పత్రికా ప్రతినిధులకు తెలియజేశారు.

ఈ నిర్ణయానుసారం ప్రభుత్వము ప్రతి జిల్లాకు ఇద్దరు అసిస్టెంటు ఇంజనీర్ల ఉద్యోగాలను మంజూరు చేశారు కొత్తగా ఏర్పాటుఅయ్యే ఈ ఇంజనీరింగ్ విభాగాల క్రింద అయ్యే అదనపు ఖర్చులక్రింద ఒక్కొక్క జిల్లా పరిషత్‌కు రూ. 3,750 చొప్పున మొత్తం రు. 1,75,000 లు గ్రాంటు ఇవ్వాలని కూడా ఆదేశించారు.

"ఈ నూతన ఏర్పాటువలన పంచాయతీలు, సమితులు, పరిషత్‌లలో పనులు మరుగుగా సాగగలవనీ, అయితే వారి వారి కార్యక్షేత్రాలలో ఈ సిబ్బందిపై పబ్లిక్ వర్కు శాఖవారి అజమాయిషీ కొనసాగుతూనే వుంటుందని" శ్రీ రంగారెడ్డి చెప్పారు.

నైజాం ఎస్టేట్‌లో వితంతువుల సమ్మె

హైదరాబాద్, నవంబరు 13: నైజాం సర్వేఖాన్‌లోని వితంతువులు, మాజీపనివారలు సర్వేఖాన్ నిర్వహణ సంఘం అధ్యక్షుడు నవాబ్ దీన్‌యార్‌జంగ్ వసతి భవనంముందు నిన్నటి నుంచి బైఠాయింపు సమ్మె చేస్తున్నారు.

ఇంతకు ముందు వీరు తమ వాంఛితాలు ప్రకటిస్తూ ఊరేగింపులు జరిపారు. నిషేధపు టుత్తరువు మూలాన నైజాం ప్రాసాదంలోనికి వెళ్ళలేక పోయారు.

వీరు పంపిన రాయబారవర్గంతో ముచ్చటించడానికి నవాబ్ దీన్‌యార్ జంగ్ నిరాకరించారట. అందుమీదట ఆయన భవనంముందే బైఠాయింపు సమ్మె ప్రారంభించారు.

వర్షసూచన

మద్రాసు, నవంబరు 13: వచ్చే 24గంటలలో మద్రాసు రాష్ట్రంలో భారీగాను 48 గంటల్లో ఆంధ్రప్రదేశ్ దక్షిణ కోస్తాలో చెదురుగాను వర్షము కురవవచ్చు. మద్రాసు నగరంలో మధ్యమధ్య చినుకులు పడుతూ ఆకాశము మబ్బుగా వుంటుంది.

న్యూహెవెన్ కనెక్టికట్, నవంబర్ 12: ఏల్ విశ్వవిద్యాలయం వారు

శ్రీమతి ఇందిరాగాంధీకి హెలాండ్ స్మారక బహుమతి ప్రదానం చేశారు. ఈ బహుమతిప్రదానం 11 న జరిగింది.

భారత్‌కు ఆర్థిక సహాయం: కెనడీ ప్రత్యేక శ్రద్ధ

ఆఫ్రికాలో సంచార రాయబారిని నియమించే సూచన

వాషింగ్టన్, నవంబర్ 13: అమెరికా ఆర్థిక, సైనిక పాటవాన్ని పెంపొందించడానికి, భారత్, పాకిస్తాన్, ఆఫ్రికా రాజ్యాలకు ఆర్థిక సహాయం కొనసాగించడానికి శాసనాలను రచించడంలో కొత్త అధ్యక్షుడు శ్రీ కెనెడీ ప్రస్తుతం నిమగ్నుడై వున్నట్లు ఫ్లారిడానుంచి వార్త చేరింది.

పార్టీ విరాళంపై ఆశకొద్దీ కోటీశ్వరులను రాయబారులగా నియమించే రిపబ్లికన్‌ల ఆచారానికి శ్రీ కెనెడీ స్వస్తి చెప్పి రాజనీతిజ్ఞులనే ఆ పదవులకు తీసుకోగలరని, ప్రత్యేకంగా ఆఫ్రికాకు సంచార రాయబారిగా ఒకరిని నియోగించగలరని, ఐక్యరాజ్య సమితిలో అమెరికా ముఖ్య ప్రతినిధిగా శ్రీ అడ్లాయి స్టీవెన్సన్‌ను నియమించగలరని తెలుస్తున్నది.

శ్రీ కెనెడీ ప్రస్తుతం ఫ్లారిడా ఉష్ణవాతావరణంలో విశ్రాంతి తీసుకొంటున్నారు.

కొత్త మంత్రివర్గంలో ఊహించని వారు కొందరు వుండవచ్చునని అనుకొంటున్నారు.

కెనెడీ ప్రభుత్వంలో విదేశాంగ శాఖా మంత్రిపదవికి శ్రీ ఛెస్టర్ బౌల్స్ (భారత్‌లో అమెరికా మాజీ రాయబారి) సెనటర్ విలియమ్ ఫుల్‌బ్రైట్ (సెనెట్ విదేశ వ్యవహారాలసంఘం అధ్యక్షుడు), శ్రీ డేవిడ్ బ్రూస్ (పశ్చిమజర్మనీలో అమెరికా మాజీ రాయబారి) పేర్లు వినవస్తున్నవి.

ఐసెన్‌హోవర్ ప్రభుత్వంలో మూడేళ్ళుగా ఆర్థిక వ్యవహారాల శాఖాధిపతిగా వుంటున్న రిపబ్లికన్ ప్రముఖుడు శ్రీ డగ్లస్ డిల్లన్ కోశాధ్యక్ష శాఖమంత్రి కొనసాగుతున్నారు.

లోగడ అమెరికా అధ్యక్ష పదవికి డెమొక్రాటిక్ పార్టీ ప్రతినిధిగా రెండు పర్యాయాలు పోటీచేసిన శ్రీ అడ్లాయ్ స్టీవెన్సన్ ఐక్యరాజ్య సమితిలో అమెరికా ముఖ్య ప్రతినిధిగా నియమితులవడం అత్యంత సంభవమట.

పోతే సెనెటర్ హుబర్ట్ హెంఫ్రే రక్షణశాఖా మంత్రిగాను, గవర్నర్ అబ్రహం రిబికాఫ్ అటార్నీ జనరల్‌గాను నియమితులు కావచ్చు. శ్రీ హెంఫ్రే ఐక్ రక్షణ విధానాలను నిశితంగా విమర్శించి వున్నారు.

కెనెడీ తరువు ఇటీవలనే ఆఫ్రికా రాజ్యాలలో పర్యటించి నిజస్థితిని పరిశీలించిన శ్రీ ఆవెరెల్ హారిమన్‌ను ఆఫ్రికాలో సంచార రాయబారిగా నియమించవచ్చు ననుకొంటున్నారు. ఈయన లోగడ లండన్, మాస్కోలలో అమెరికా రాయబారిగా పనిచేసి వున్నారు.

శ్రీ కెనెడీ తయారుచేస్తున్న కొత్త శాసనాలలో ఒకటి పాంథిక సంక్షేమ సౌకర్యాలను వృద్ధిపరచడానికి ఉద్దేశింపబడిందం టున్నారు.

కనీస వేతనం

గంటపనికి ఒకటింబాతిక డాలర్లు కనీస వేతనంగానిర్ణయించడం, పాఠశాలల భవన నిర్మాణానికి ఆర్థిక సహాయం చెయ్యడం, రహదార్ల గృహాల నిర్మాణం అధికం చెయ్యడం వ్యవసాయోత్పత్తులు ఎక్కువగా మిగిలిపోని విధంగా కొత్త వ్యవసాయ ప్రణాళిక తయారు చెయ్యడం వృద్ధులకు వైద్య సదుపాయాలు వృద్ధిచెయ్యడం కెనెడీ తలపెట్టిన మరికొన్ని కార్యక్రమాలని తెలుస్తున్నది.

అమెరికానుంచి భారత్‌కు ఆహార ధాన్యాల సహాయం

రోజుకు ఒక ఓడ సరుకు సప్లయి కాగలదని రాయబారి బంకర్ సూచన

బొంబాయి, నవంబర్ 12: "భారత్‌కు అమెరికా వచ్చే 4 ఏండ్లు దినమొక ఓడ గోధుమలు సరఫరా చేస్తుంది. మానవాభ్యుదయానికి, శాంతి స్వాతంత్ర్యాలకు చేసే తనకృషిలో ఈసహాయం ఒకభాగంగా భావించే అమెరికాపౌరుని విశ్వాసానికి ఇది చిహ్నము' అని అమెరికా రాయబారి శ్రీ బంకర్ పేడిక్కడ చెప్పారు.

మొదటి 4 'పి. యల్. 480' ఒప్పందాలక్రింద 11 మిలియన్ టన్నుల గోధుమలసరఫరామగించి, ఇటీవల ఒప్పందం క్రింద అదనంగా 17 మిలియన్ టన్నుల గోధుమలు బియ్యం సరఫరాకు ప్రారంభోత్సవం చేసేందుకు అంతర్జాతీయసంస్థ అధ్వర్యమున ఏర్పాటైన సభలో బంకర్ పైవిధంగా పేర్కొన్నారు శ్రీ కేంద్ర ఆహార వ్యవసాయమంత్రి శ్రీ పాటిల్ అధ్యక్షత వహించారు.

సహాయచిహ్నంగా 2 గోధుమ బస్తాలను శ్రీ పాటిల్‌కు బహూకరిస్తూ "అమెరికా భారత్‌కు వివిధ సహాయాల క్రింద రు 1756 కోట్లకంటె ఎక్కువగా సహాయంచేసింది" అన్నారు. అమెరికా సహాయ ప్రయోజనోద్దేశాలు వివరించారు

ఇటీవలి ఒప్పందంక్రింద దినమొక ఓడ ఆహారధాన్యాలవొప్పున భారత్‌కు 17 మిలియన్ టన్నుల బియ్యం, గోధుమలు అమెరికా సరఫరాచేస్తుంది.

బహూకరణను అంగీకరిస్తూ శ్రీ పాటిల్ ఇలాచెప్పారు: "భారతప్రజల పట్ల అమెరికా ప్రజలకుగల సుహృద్భావం, రెండుపెద్ద ప్రజాస్వామ్య దేశాలమధ్య నిర్మాణాత్మక సహకారానికి ఈసహాయము చిహ్నము."

"ఆహారసమస్యకు సంబంధించినంతకరకు భారత్ శాశ్వతిక ఇబ్బందులే కాకుండా ముందు రాబోయే ఇబ్బందులను గూడా అధిగమించేందుకు అమెరికా చేస్తున్న ఆహారధాన్యాల సరఫరా సహాయపడగలదు. భవిష్యత్‌లో ఇలాంటి సహాయం వుంటుందనే హామీ లేకపోయినా భవిష్యత్‌ను గూర్చిన మానవిక విశ్వాసాన్ని భారత్‌కు లభ్యమయ్యే ఈ సహాయం ప్రేరేపించడం లేదని భావిస్తున్నాను. ఇందుకుగాను అవసరమైన హామీని యివ్వవలసిందిగా పలువురు అమెరికా కాంగ్రెసు వాదులను కోరాను.

అఖరి ఒప్పందం అవసరమైన ఆత్మవిశ్వాసాన్ని కల్గించింది. భారత్ తగినంత ఆహారాన్ని వుత్పత్తి చేస్తున్నది. గత మూడుమాసాల్లో వరదలు, కరవులాంటి ప్రకృతి వైపరీత్యాలకు చాలా ప్రాంతాలు గురయినా ఈ సంవత్సరం ఆహారధాన్యాల ధరలు తగ్గుముఖం పట్టాయి. అమెరికా గోధుమలు, (క్రొత్త ఒప్పందం క్రింద) భారత్ యిచ్చే గోధుమలు చేరకపూర్వమే ఇది జరిగింది.

అమెరికాచే ఉపగ్రహ ప్రయోగం

కాలిఫోర్నియా, నవంబర్ 13: — శాస్త్రీయ విషయాలు సేకరించే పరికరాలమర్చబడిన మందసముగల ఉపగ్రహాన్ని అమెరికా నిన్న రోదసీ పరిధిలోనికి పంపించింది. నేను హవాయి దగ్గర ఆకసంలోనే ఈ మందసాన్ని పటుకోవాలని వైమానిక దళం భావిస్తున్నది. రెండవ అంచెలో ఉపగ్రహము నుండి మందసము వేరుచేయబడుతుంది.

జాతివివక్షణ విధానం ఆఫ్రికా సుస్థిరతకు దెబ్బ

నాసర్, ఆయూబ్ ఖాన్‌ల హెచ్చరిక

కైరో, నవంబరు 13: కొన్ని ఆఫ్రికన్ దేశాలు అనుసరిస్తున్న జాతి వివక్షణవిధానం మానవ సభ్యతకు విరుద్ధం, యావదాఫ్రికాఖండం సుస్థిరతకు ప్రమాదకరం అని ఆరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు నాసర్, పాకిస్తాన్ అధ్యక్షుడు ఆయూబ్ ఖాన్, నేడు సమష్టి ప్రకటనలో హెచ్చరించారు.

పాకిస్తాన్ అధ్యక్షుడు ఆయూబ్ ఖాన్ ఈ దేశానికి వచ్చి 7 రోజులైంది ఆయన పర్యటన పేటితో ఆఖరైన సందర్భంలో నేడు వెలువడిన సంయుక్త ప్రకటనలో ఆఫ్రికాలోనూ, ఇతర తావులను కొత్తగా కొన్ని రాజ్యాలు స్వతంత్రమైనంగుకు హర్షించ వల్లడించారు. ప్రజలందరికీ స్వయం నిర్ణయాధికారం, స్వాతంత్ర్యం హక్కు ఉండాలని పునరుద్ఘాటించారు.

ప్రపంచ శాంతిసాధనకు సమితి ధర్మప్రణాళికను, బాండుంగ్ మహాసభ తీర్మానాలను అంటి పెట్టుకొని కృషి చేయడం ఉభయదేశాలకు గుర్తించారు.

ఉభయదేశాలకు సంబంధించిన విషయాలపై ఒకరి అభిప్రాయాలు మరొకరు తెలుసుకున్నారని, తమ రెండుదేశాల మధ్య ఆర్థిక సంబంధాలు పెంపొందించుకోవాలని నిశ్చయించారు.

దేవమందిరం

4 లైనుల రబ్బరు స్టాంపు ఇంగ్లీషులో రు. 3/-, రెండు స్టాంపులకు ఒక ఇంక్ స్టాండ్ ఉచితం. Amar & Co, 6046, 2-B, Dev Nagar, New Delhi-5.

ఆహార వ్యవసాయ శాఖ

జామనగర్ ఉన్న పరిశోధన లేబరేటరీలో పనిచేయుటకు లేబరేటరీ అసిస్టెంటు కావలెను. జీతము రు. 80-5-120-ఇ సి-8-200-10/2-220 (రెండవ పే కమిషన్ వారి సిఫార్సుల మేరకు మార్పు చెందవచ్చును) ఉద్యోగము శాశ్వతాలికము. షెడ్యూల్డు లేదా షెడ్యూల్డు కులముల అభ్యర్థులు లభించినచో వారికి యీ ఉద్యోగము కేటాయింపబడినది లేనియెడల రిజర్వుచేయబడని ఉద్యోగముగా భావింపబడును. వయస్సు : 18 నుండి 25 యేండ్లు. షెడ్యూల్డుకులములు లేదా అభ్యర్థులకు 30 యేండ్ల వరకు పొడిగింపబడును. అసలైన వాక్సినేటెడ్ నిర్వాసులకు, ఆక్రమణలోని జమ్మూ, కాశ్మీర్ ప్రాంతీయులకు 45 యేండ్ల వరకు పొడిగింపబడును. అర్హతలు అవసరమైనవి : కెమిస్ట్రీ డిగ్రీ అదనము. టెక్స్టయిల్ లేబరేటరీ అనుభవము లేక ఉన్నా లేక పంది బ్రంబుకల గ్రేడింగ్ పనియందు గుర్తింపబడియున్న ఫరము లేక లేబరేటరీలో పనిచేసిన అనుభవము.

పూర్తి వివరములతో భర్తీచేసిన దరఖాస్తులకు టెస్టిమోనియల్స్ అసత్యాలు నకళ్లు తీసి జతపర్చి, అగ్రికల్చరల్ మార్కెటింగ్ అడ్వయిజర్, గవర్నమెంటు ఆఫ్ ఇండియా, డైరెక్టరేట్ ఆఫ్ మార్కెటింగ్ అండ్ ఇన్‌స్పెక్షన్ న్యూ సెక్రటేరియట్ బిల్డింగ్, నాగపూరు వారికి 26-11-60 నేటికి మించకుండా చేరేట్లు పంపవలెను. ఎన్నుకోబడిన అభ్యర్థులు నాగపూరులో ఇంటర్వ్యూకు హాజరుకావలెను. DA 5861(6)60.

ఏజంటు కావలెను

దినుమతి అయిన చేతిగడియారములు, టేబిల్‌గడియారములకు ఆర్డర్లు ప్రచారం చేయుటకు కావలెను. కమీషను హెచ్చింపబడినది. వివరములకు వెంటనే వ్రాయండి.

VIJAYARAJAN WATCH CO
P.B. No: 3068, Bombay-3.

పబ్లిక్ వర్క్సుడిపార్టుమెంట్

చిట్ టెండరునోటీసు

1-12-60 వ తేదీ సాయంకాలము 4 గంటల వరకు ధవళేశ్వరం గోదావరి హెడ్ వర్క్సు డివిజను ఎగ్జిక్యూటివ్ యింజనీయరు వారి కార్యాలయములో యీ దిగువ పనికి సీల్డుటెండర్లు తీసుకొనబడును.

పనిపేరు :-50/2-51/0 మైళ్ళు మధ్య పశ్చిమ గోదావరి పడిగట్టుయొక్క మార్జినునకు పిచ్చింగు, రివెట్ మెంటు పనులుచేయుటకు-

2. ధరావతు సొమ్ము రు. 6650 లు.
3. టెండరు ఫారముల ఖరీదు రు. 3-06
4. టెండరుఫారములకొరకు దరఖాస్తులు తీసుకొను ఆఖరుతేదీ 29-11-60.

యమ్. యల్. స్వామి,
ఎగ్జిక్యూటివ్ యింజనీయరు,
గోదావరి హెడ్ వర్క్సు డివిజను
ధవళేశ్వరం.

చేలం నోటీసు

యీ దిగువ నుదహరించిన మున్సిపల్ కోబాటు లారీ చీరాల మున్సిపల్ ఆఫీసు వద్ద 21-11-60 సోమవారంనాయింత్రం 4 గంటలకు బహిరంగవేలం చేయబడును వాటలో పాల్గొనుటానికి వేలం పరరులు పనిదినములలో యివ్వబడును. లారీ ఆఫీసువద్ద తనిఖీ చేసుకొనవచ్చును.

జేడీ భర్తు లారీ-ఓపెను-27.94 H.P. 1949 తయారు-3 టన్నుల కపాసిటి-1950లో కొనబడినది-పెట్రోలుఇంజను.

మున్సిపల్ ఆఫీసు చీరాల } సయ్యిద్ హుసేన్, కమీషనరు.

చిట్ టెండరునోటీసు

పబ్లిక్ వర్క్సుడిపార్టుమెంటు (ఆంధ్రప్రదేశ్)

పనిపేరు: గుంటూరుజిల్లా, పలనాడు తాలూకా, కండ్లకుంట గ్రామ గుడిపాడు చెరువును పునరుద్ధరించుట

పై నుదహరించిన పనికి సీలు వేసిన టెండర్లు K 2 కాంట్రాక్టు ఫారములో శ్రీ విజయవాడ సర్కిల్ పి. డబ్ల్యు. డి. సూపరింటెండింగ్ యింజనీరు వారిచే వారి ఆఫీసులో 20-12-60 తేదీనాయంత్రము 5 గంటలవరకు తీసికొనబడును. మిగతా వివరములకు సూపరింటెండింగ్ యింజనీరువారికి దరఖాస్తు పెట్టి తెలిసికొనవలెను.

1. టెండరుఫారము ఖరీదు రు. 10-20
2. ప్రథమ ధరావత్తు రు. 3260
3. అదనపు ధరావత్తు రు. 3260

టెండరు డాక్యుమెంట్లకు దరఖాస్తులకు ఆఖరు తేది 5-12-60 సాయంత్రం 5 గంటలకు దరఖాస్తులు చేసేజరు పి. ఎస్. యు. డి. విజయవాడకు పంపేది.

(సం) పి. కృష్ణారెడ్డి.
సూపరింటెండింగ్ ఇంజనీర్, విజయవాడ సర్కిల్, విజయవాడ.

మద్రాసు విశ్వవిద్యాలయం క్లబ్బు ఆధ్వర్యంలో అంతర విశ్వవిద్యాలయ వాలీబాల్ పోటీలు జరిగాయి. ఈ పోటీలలో బహు విశ్వవిద్యాలయాలనుండి స్త్రీపురుష క్రీడాబృందాలువచ్చి పాల్గొన్నాయి. ఈ చిత్రంలో పంజాబుస్త్రీ క్రీడాబృందాన్ని చూడవచ్చు.

క్రీడారంగం

ప్రపంచ కుస్తీ పోటీలు: భారత్ పాల్గొంటుందట

గుంటూరులో జాతీయ పోటీలు: తేదీ నిర్ణయం

న్యూఢిల్లీ, నవంబర్ 12: వచ్చే జూన్‌లో జరుగనున్న ప్రపంచ కుస్తీ పోటీలలో భారత్ పాల్గొనడానికి భారత మల్లవిద్యా సమాఖ్య నిన్న నిక్కచ్చి నిర్ణయించింది.

గుంటూరులో జరుగనున్న జాతీయ కుస్తీపోటీలకు తేదీలు ఖాయపరచింది కూడా. వచ్చే జనవరి తొమ్మిదినుంచి 15 వరకు ఈ పోటీలు జరుగగలవు.

డిసెంబర్‌లో సింహాళం వస్తాదులను భారత్‌కు ఆహ్వానించడానికి కూడా సమాఖ్య సర్వసభ్య సమావేశం నిర్ణయించింది.

పాకిస్తాన్ మల్ల యోధులను, మరికొన్ని దేశాలవారిని కూడా పిలవడం గురించి ఆలోచించేందుకు ఒక ఉపసంఘాన్ని నియమించారు.

జాతీయ టేబుల్ టెన్నిస్ పోటీలు

హైదరాబాదులో ఏర్పాట్ల వివరం

హైదరాబాద్, నవంబర్ 12: నవంబర్ 27 వ తేదీనుంచి ఎనిమిది రోజుల పాటు 28 వ జాతీయ టేబుల్ టెన్నిస్ ఛాంపియన్ షిప్ పోటీలు నిర్వహించేందుకు ఫతే మైదానంలో తాత్కాలికంగా ఒక స్టేడియమ్ ఏర్పాటు చేస్తున్నారు. ఒకేసారి ఎనిమిది మ్యాచీలు నిర్వహించేందుకు వీలుగా ఏర్పాట్లు జరుగుతున్నవి. మొత్తం 3000 మంది ప్రేక్షకులకు వసతి వుంటుంది.

ఈ పోటీలలో 21 సంఘాల టీములు పాల్గొంటవి. దేశం మొత్తంనుంచి 250 మంది ఆటగాళ్ళు, ఆటకత్తెలు రాగలరని ఆశిస్తున్నారు.

1942 తర్వాత హైదరాబాద్ సంఘం జాతీయ పోటీలను నిర్వహించడం ఇది మూడవసారి.

క్రిందటిసారి 1949 లో ఇక్కడ జరిగినవి.

ఛాంపియన్‌షిప్‌కు పంబంధించి పేర్వేరు ఏర్పాట్లు చేసేందుకై ఎనిమిది కమిటీలను హైదరాబాద్ సంఘం నియమించింది.

జాతీయ పోటీలకు పాకిస్తాన్‌నుంచి ఒకటీమును రప్పించడానికి అలోచనలు జరుగుతున్నవి.

యనులు మహమ్మదన్ స్పోర్టింగ్, బెంగుళూరు డిస్ట్రిక్ట్ కమిటీని 6-1 గోలులతో ఓడించి సెమిఫైనలుకు వచ్చింది.

గెలుపొందిన జట్టులోని రైట్ ఇన్ శ్రీ రమాంతుల్లా పరుపగా మూడు గోలులు కొట్టారు.

ఉమ్రిగర్, నడ్కర్ణి సెంచరీలు

సౌరాష్ట్రతో పోటీలో బొంబాయి పెద్దస్కోరు

రాజ్‌కోట్, నవంబర్ 12: రంజీట్రోఫీ పశ్చిమ మండలం (క్రికెట్) పోటీ బొంబాయి సౌరాష్ట్రాలకు నేడిక్కడ ప్రారంభమైంది. మొదటిరోజు ఆట ఆపుచేసేసరికి స్కోరు యిలా వుంది :

బొంబాయి : మొదటి ఇన్నింగ్స్—

మర్చంట్—64 రన్‌ఔట్, ఎన్. ఎల్. ఆప్టే—60, ఉమ్రిగర్—137, నడ్కర్ణి 112 ఔట్ కాలేదు, అమ్రోలివాలా—28 ఔట్ కాలేదు.

నూనూవిక్కెట్లకు 407.

హర్దికర్—64 రన్‌ఔట్, ఎన్. ఎల్. ఆప్టే—60, ఉమ్రిగర్—137, నడ్కర్ణి 112 ఔట్ కాలేదు, అమ్రోలివాలా—28 ఔట్ కాలేదు.

విశాఖ భోజనోద్యమం

మరొక మృతి: నల్లురి క్లిష్టస్థితి

త్రిచూర్, నవంబర్ 11: పాలిపూర్ విమోచన భోజనోద్యమం సందర్భంలో మరొకబిడ్డ మరణించటంతో మొత్తం మృతులసంఖ్య 12 అయింది.

ఆస్పత్రులలో ఉన్నవారిలో నల్లురి స్థితి చాలాక్లిష్టంగా వున్నదనీ, 15 మంది ప్రమాదస్థితిలో వున్నారనీ అధికార రీత్యా తెలిసింది.

ఇదిట్లావుండగా, విషభోజనపు లక్షణాలతో కూడిన రుగ్మతలుగలవారు మరికొందరు కొత్తగా ఆస్పత్రులకువచ్చారు. వడకన్‌చేరి ఆస్పత్రికి ఈసాయంత్రం వరకూ ఇటువంటివారు 10 మంది వచ్చారు. ఈ ఆస్పత్రినుంచి నిన్న ఇళ్లకు పంపబడినవారిలో ఒకఆరడజను మంది, రుగ్మతి మళ్లీ తిరగబెట్టినందున నేడు తిరిగి ఆస్పత్రికి వచ్చారు.

ఇంతచేటు ప్రమాదానికి కారణమైన ఈ విషపదార్థాలేమిటో, అది తినుబండారాలలోకి ఎట్లాచేరిందో ఇంకా ఏమీ తెలియలేదు. రుగ్మతకు గురిఅయిన వారి పొట్టలోవుండిన పదార్థాలను పరీక్షిస్తుగాను తిరువనంతపురం పంపారు. ఫలితం తెలియటానికి కనీసం ఒకవారం రోజులు పడుతుందని అంటున్నారు.

న్యూఢిల్లీ, నవంబరు 13: భారత ఉపరాష్ట్రపతి శ్రీ రాధాకృష్ణన్ ప్రపంచ విజ్ఞానసమితి సమావేశానికి హాజరయ్యేందుకు నేటిఉదయం పారిస్‌కు బయలుదేరారు.

నవంబర్ 27 న ఢిల్లీకి తిరిగివస్తారని భావించారు.

క్రికెట్

[తెలుగులో వార్తలు - ఉ॥ 7; మ॥ 1-50; సా॥ 7.
ఆంగ్లంలో వార్తలు - ఉ॥ 8; మ॥ 1-30; రా॥ 9]

మంగళవారం, నవంబరు 15

హైదరాబాద్-(ఎ)

(405.4 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాత్ 6 40 భక్తి రంజని 7-15 విజయవాడ వలె 7 45 సంగీత శిక్షణ 8-15 హిం. వా. 8-30 బెంగాలీబాయ్: ఖయాల్ దేశీ.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం 1 మంగళాభాత్ దారి : భజన్ 1-15 బెంగాలీబాయ్ ఖయాల్ గౌడ్ సారంగ్ 1-30 వాద్యగోష్ఠి 2 వయోలిన్ 2-10 ఉ. వా. 2-20 ఉన్నతి పాఠశాలలకు (ఉర్దూ) 3-45 ఉన్నత పాఠశాలలకు.

సా॥ 6 స్థానిక ప్రకటనలు 6-5 ప్రాంతీయ వా. 6-15 కన్నడ శ్రోతలకు 7-15 మరాఠీ శ్రోతలకు 7-30 సాహిత్య సందిని 7.45 శ్రోతల ఉత్తరాలకు జవాబులు 7-50 ప్రసంగము (ఉర్దూ) 8 శ్రోతలు కోరిన పాటలు 8-30 బెంగాలీ బాయ్: ఖయాల్ యమన్ 9-15 ఉ. వా. 9-30 శాస్త్రీయ సంగీత్ 10 బెంగాలీ బాయ్ 10-30 ప్రసార సమాప్తి.

హైదరాబాద్-(బి)

ఉ॥ 6-30 ఎ వలె.

మ॥ 12-30 ఎ వలె 2-10 వయోలిన్ 2-20 ఎ. ఆర్. వెంకటరామన్ 3.45 ఎ వలె.

సా॥ 6 ఎ వలె 6-15 గ్రామస్థుల కార్యక్రమం 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 ఎ వలె 7-45 ఎ. ఆర్. వెంకటరామన్ 8 ఎ వలె 9-15 ఎ. ఆర్. వెంకటరామన్ 9-30 సుభద్రాపరిణయం: హరికథా కాలక్షేపం 10-30 ప్రసార సమాప్తి.

విజయవాడ

(357.1 మీటర్లు)

ఉ॥ 6 30 సుప్రభాతం 6 40 భక్తి రంజని: 7-15 ఎస్. సి. భానుమతి 7-45 సంగీత శిక్షణ 8-15 హిం. వా.

మ॥ 12-30 (హైదరాబాద్ నుండి రిలే) 1-30 లలిత సంగీతం: 3 బాలమురళి కృష్ణ: సేహరాగ కీర్తనలు 3-45 (హైదరాబాద్ నుండి రిలే)

సా॥ 6 స్థానిక ప్రకటనలు 6-5 ప్రాంతీయ వా. 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-45 బొమ్మగుర్రెల్లు పాటలు 8 ఎన్. సి. భానుమతి 8-30 కల్పలత 9-15 పుస్తకావిష్కరణ-సంగీత శిక్షణనుండి కృతులు 9-30 (హైదరాబాదు నుండి రిలే) 10-30 ప్రసార సమాప్తి

మద్రాసు-(ఎ)

(416.7 మీటర్లు)

ఉ॥ 6-55 మంగళ గానం, 7-15 త. వా. 7-30 వి. సులోచన, 8-00 మధుర గీతం.

మ॥ 12-30 మాధ్యమిక పాఠశాలలకు, 1.00 భజన కీర్తనలు, 1-15 వాద్యగోష్ఠి, 1-30 గాన మంజరి, 1.40 హిందీ. వా. 1.50 గీత మంజరి, 2-00 త. వా. 2-10 ఉన్నత పాఠశాలలకు.

సా॥ 5-30 చిత్తూరు వి. అయ్యర రాజన : వయోలిన్, 6-05 ప్రాంతీయ శెయిదిగర్, 6-15 (తిరుచ్చినాండి రిలే), 7-15 త. వా. 7-30 చిత్ర గానం, 7.45 తిరుచ్చివల, 9-00 సంగీతమాల, 9-15 ప్రశ్న వాటిక, 9-30 తిరుచ్చివలె, 9-50 స్వీయకవిత (తమిళిమ), 10.00 సంగీతామృతం, 10-30 ప్రసార సమాప్తి.

మద్రాస్ (బి)

(211.3 మీటర్లు)

ఉ॥ 6-55 ఎ వలె, 7-15 సంగీత మంజరి, 7-30 ఎ వలె.

మ॥ 12.00 కార్మికుల కార్యక్రమం (తెమిళము), 12-30 ఎ వలె, 1-40 గాన మంజరి, 2-00 మధురగీతం, 2-10 ఎ వలె.

సా॥ 5-30 పాశ్చాత్య సంగీతము, 5-50 స్థానిక ప్రకటనలు, 6-05 ఎ వలె, 6 20 కర్నాటకీ పద్మ బాలన్, 7-15 కోటువాద్యం 7-30 తిరుచ్చి వలె, 7-45 ఎ వలె, 9-15 కథానిక (తెమిళం), 9-30 రాధా కృష్ణమూర్తి : వీణ, 10.00 ఎ వలె, 10-30 ప్రసార సమాప్తి.

సాధారణ భీమా జాతీయకరణ

రానున్న సమావేశంలో లోక్‌సభ చర్చ

న్యూఢిల్లీ, నవంబర్ 10: దేశంలోని సాధారణ భీమావ్యాపారాన్ని జాతీయం చేయాలనే కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ డి. కె. విశ్వనాథ్ తీర్మానానికి అనధికార తీర్మానాలకు ఒకటిగల బ్యాలట్‌లో ప్రథమస్థానం లభించింది.

లోక్‌సభ శీతాకాలపు సమావేశంలో ప్రథమ అనధికార దినాన ఈ తీర్మానం చర్చకు వస్తుంది.

భారతదేశంలోని భాగాలను అన్యదేశ భాగాలుగా చిత్రించే పటాలు, పుస్తకాలూ, పత్రికలు, తదితర ప్రచురణలు మొదలైనవాటిని దేశంలోకి రాకుండా నిషేధించాలి అనే తీర్మానానికి ద్వితీయ స్థానం లభించింది. ఈ తీర్మానాన్ని ప్రతిపాదించినది కాంగ్రెస్ సభ్యుడు శ్రీ తిరిక్య.

రానున్న పార్లమెంటు సమావేశంలో అనధికార వ్యాఖ్యానానికి 15 గంటలు కేటాయించారు. ఇందులో 7½ గంటలు అనధికార బిల్లులకూ, 7½ గంటల కాలాన్ని అనధికార తీర్మానాలకూ కేటాయించటం జరిగింది.

నేరం నిరోధక నిర్బంధ చట్టాన్ని మరి మూడు సంవత్సరాలవరకూ పొడిగించవలెనే తీర్మానాన్ని రానున్న లోక్‌సభ సమావేశంలో ప్రవేశపెట్టనున్నారు. ఈ తీర్మానానికి తీవ్రమైన వ్యతిరేకత ఉండగలదని విశ్వసించబడుతున్నది. గతంలో ఈ చట్టాన్ని ప్రభుత్వంపొడిగించటానికి ప్రయత్నించినప్పుడల్లా ప్రతిపక్షాలవారు దీన్నీ ప్రభుత్వాన్నీ తీవ్రంగా విమర్శించారు. ప్రభుత్వం ఈ చట్టాన్ని రాజకీయ ప్రయోజనాలకు వినియోగించుకుంటున్నదని ఆరోపించారు.

బెరుబరీ సమాఖ్యను పాకిస్తాన్‌కి అప్పగింత పెట్టేందుకు వీలుగా రాజ్యాంగాన్ని సవరించాలనే చట్టం, కంపెనీల సవరణ చట్టంకూడా లోక్‌సభలో చాలవై విధ్య సంచలనాలను కలిగించగలవు.

బెరుబరీ సమాఖ్యను పాకిస్తాన్‌కు అప్పగింత పెట్టేందుకు పశ్చిమ బెంగాల్ సుముఖంగాలేదు. ఈచట్టంపై బెంగాల్ ప్రతినిధుల ధోరణి ఎలా ఉంటుందో ఇంకా తెలియలేదు. ఈ బిల్లుతోపాటు పాకిస్తాన్ భారతదేశానికి వప్పగింత పెట్టనే ప్రాంతాలను పశ్చిమ బెంగాల్, అస్సామ్ పంజాబ్‌లలో కలుపటాన్ని ఉద్దేశిస్తున్న మరొక చట్టాన్నికూడా ప్రత్యేక సంయుక్త సంఘానికి పంపటం జరుగుతుంది.

పంట చెర్వులకు గండ్లు

ముగ్గురు మనుష్యులు కొట్టుకుపోయిన వైనం

బెంగుళూరు, నవంబరు 7: గతనెల ఆఖరువారంలో చిక్ మంగళూర్, టుంకూర్ జిల్లాలలో విపరీతంగా కురిసిన వర్షాలవల్ల 35 పంటచెరువులకు గండ్లుపడ్డాయి. వాటిలో ముగ్గురు కొట్టుకొనిపోయారు. ఇంతేగాక పశువులు, పూరిగుడిసెలుకూడా కొట్టుకొనిపోయాయని, కోతికువచ్చిన పంటలకు నష్టం వాటిల్లిందని తెలుస్తున్నది.

ప్రమాద ప్రాంతాలలో పర్యటించి వచ్చిన రెవెన్యూమంత్రి శ్రీ కాదిలాల్ మంజప్ప బాధితులకుప్రభుత్వంసహాయం చేయగలదని చెప్పారు.

తారికేర్ తాలూకాలో 19 దుక్కుల వర్షం ఒకేరోజున కురిసినందువల్ల 8 చెఱువులకు (అందులో 4 చెఱువులు చాలా పెద్దవి) గండ్లు ఏర్పడ్డాయి. చెఱువులకు దిగువనున్న 700 ఎకరాలు పైగా నష్టానికి గురయ్యాయి. మోతే, ఈ చెఱువులను యథాస్థితికి తీసుకురావడానికి సుమారు రూ 170000 ఖర్చవుతుంది. తారికేర్ పట్టణంలోనే అనేక వేల ఇండ్లకు నష్టం సంభవించింది. రైల్వే లైన్లకుకూడా నష్టం కలిగింది.

బీరూర్ పట్టణంలో తెవనుడిసెలో నిద్రపోతూన్న ఒక కార్మికుడు ప్రవాహంవేగంలో కొట్టుకుపోయాడు.

అర్సికెరె తాలూకాలో 23 చెఱువులకు గండ్లుపడ్డాయి, 2 వ్యక్తులు మరణించారు.

సుమారు 1200 ఎకరాలలో కోతిపు వచ్చిన పంటలు దాదాపు 1 లక్షమేరకు నష్టపడ్డాయని మంత్రి అన్నారు.

చిక్ మంగళూరు తాలూకాలో సుమారు 250 ఎకరాల తోటభూమి, 300 ఎకరాల పైరుభూమి నష్టాలకు గురయ్యాయి.

కిన్నాపురం గ్రామీణ వైద్యశాల

అనకాపల్లి, నవంబరు 1: కాశింకోట సంగాయతీ సమితి తరఫున కన్నాపురంలో గ్రామీణ వైద్యశాలకు, ప్రసూతి ప్రథమ చికిత్సా కేంద్రానికి విశాఖపట్టణంజిల్లా కలెక్టరు శ్రీ బి. ఆర్. గా. శాస్త్రి జిల్లా పరిషత్తు అధ్యక్షులు రాజా సాగి సూర్యనారాయణరాజు ఈనెల 29 వ తేదీన ప్రారంభోత్సవం చేశారు. పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ యం. రామచంద్రరాజు అధ్యక్షతన సభకూడింది. స్థానిక శాసన సభ్యులు, దాదాపు పదివేలమంది ప్రజలు ఈ ఉత్సవంలో పాల్గొన్నారు.

కాకినాడలో రైల్వే సౌకర్యాలు

జనరల్ మేనేజరుకు విజ్ఞప్తి

(స్వకీయ విలేఖరి)

కాకినాడ, నవంబరు 12: దక్షిణ రైల్వేమండలి ఉన్నతాధికారులు ఎ. పి. ముఖర్జీ (జనరల్ మేనేజరు), పి. హెచ్. శర్మ, జి. బి. రావు, డి. బి. పటేల్, డాక్టర్ పి. వి. వినాస్, బి. పార్థసారథి, సి. డేవిడ్, ఎ. సుందరం ప్రత్యేక రైలులో సామర్లకోట మీదుగా వచ్చిన సందర్భంలో గోదావరిజిల్లా రైల్వే ప్రయాణికుల సంఘ కార్యదర్శి శ్రీ ఎస్. ఎస్. కృష్ణాజీవారిని కలుసుకొని, వినతిపత్రం సమర్పించారు.

కాకినాడ - బిట్రగుంట రైలుబండి విజయవాడకు ఉదయం ఆరుగంటలకు చేరేటట్టు, కాకినాడ స్టేషనులో అదిరెండు గంటలు ముందుగా బయలుదేరేటట్టు మార్చాలని, అన్నవరం స్టేషనులో యాత్రీకులకు గదులుపాయం కలగజేయాలని, హైదరాబాదు హుసైనీ ఎక్స్‌ప్రెస్‌లో కాకినాడకు నాలుగు బెర్తులు కేటాయించాలని దానిలో కోరారు.

తాడేపల్లిగూడెంలో వసతులు

సాలుసరి తనిఖీ సందర్భంలో దక్షిణ రైల్వే ప్రధానాధికారులు ప్రత్యేక రైలులో సోమవారం తాడేపల్లిగూడెం వచ్చినప్పుడు, స్థానిక రైల్వే ప్రయాణికుల సంఘ కార్యదర్శి శ్రీ యద్దనపూడి సూర్యనారాయణమూర్తి సేషనుమాస్టరు శ్రీ కె. జగన్నాథరావు వారికి స్వాగతం చెప్పారు. జగన్నాథపురం పంచాయతీ అధ్యక్షులు శ్రీ ఎన్. నారాయణరాజు, ఇ. సుబ్బరాజు వారికి పుష్పమాలలు సమర్పించి తమ ప్రాంతం అవసరాలను వివరించారు. కోడేరు-నల్లజర్ల రోడ్డు మీద లెవల్ క్రాసింగ్ నిర్మాణం, ఏలూరు వరకు రైల్వేకారు పొడిగింపు, మరమపల్లి సమీపంలో లెవల్ క్రాసింగ్ వగైరాలను వీరు కోరారు. ఈ విషయాలను పరిశీలింపజేయగలనని జనరల్ మేనేజరు వీరికి చెప్పారు.

(స్వ. వి.)

పెదతాడేపల్లి పశు ప్రదర్శం

తాడేపల్లిగూడెం, నవంబరు 5: ఇక్కడికి నాలుగు మైళ్లదూరంలోవున్న పెదతాడేపల్లి గ్రామంలో తాడేపల్లిగూడెం పంచాయతీ సమితి అగ్రిక్యాన సుమారు తొమ్మిదివేల రూపాయలతో నిర్మించిన ప్రాథమిక పాఠశాల భవనానికి ఇటీవల పశ్చిమగోదావరిజిల్లా జాయింట్ కలెక్టరు శ్రీఇ. జగన్నాథాచారి ప్రారంభోత్సవం జరిపారు. సమితి అగ్రక్షులు శ్రీ అల్లూరి కృష్ణారావు తాలూకా తహసీల్దారు శ్రీ పి. సూర్యనారాయణరాజు, డిప్యూటీ తహసీల్దారు శ్రీ యస్. కోటేశ్వరరావు ప్రభృతులు పంచాయతీ సమితి సభ్యులు, పంచయతీ అగ్రక్షులు సభకు హాజరయ్యారు.

తర్వాత సమితి ప్రాంతీయ పశు ప్రదర్శనం సమితి అగ్రక్షులు శ్రీ అల్లూరి కృష్ణారావు ప్రారంభించారు. గోధన వారోత్సవ సందర్భంలో ఈ ప్రదర్శనం ఏర్పాటుచేశారు. గెలుపొందిన వానికి పహుమతులు పంచిపెట్టారు. పెదతాడేబల్లి పంచాయతీ అగ్రక్షుడు శ్రీబొప్పడి రామమూర్తి, యువజన సంఘాధ్యక్షులు శ్రీ పరిమి ప్రీరాజు ప్రభృతులు సహకారములతో ఈ సభలు నిర్వహించబడినవి. (స్వ. వి.)

బర్మా వాణిజ్య ప్రతినిధి వర్గం రాక

న్యూఢిల్లీ, నవంబర్ 11: భారతదేశానికి రంగూను బియ్యం ఎగుమతిచేసే విషయం తదితర పరస్పర వాణిజ్య సంబంధాలనూ చర్చించటానికి యం. న్లా గ్యా నాయకత్వాన 15 మంది సభ్యులుగల ఒక బర్మా వాణిజ్య ప్రతినిధి బృందం గత రాత్రి ఇక్కడికి వచ్చింది.

కేంద్ర ప్రభుత్వ ఆహారశాఖ కార్యదర్శి శ్రీ బి. వి. భోమ్ నాయకత్వాన భారతి ప్రతినిధి బృందం బర్మా బృందంతో చర్చలు సాగిస్తారు. భారతి బృందంలో ఆహార వ్యవసాయ శాఖ, ఆర్థిక, వాణిజ్య పారిశ్రామిక శాఖలలోని ఉన్నతాధికారులు ఉంటారు.

శ్రీకాకుళంలో పారిశ్రామిక నగర్

శ్రీకాకుళం, నవంబరు 10: ఆనుదాల వలస వర్తకసంఘం అగ్రక్యాన శ్రీ బి. రాజగోపాలరావు (ఎం. పి.) అగ్రక్షులను ఆనుదాల వలసలోని పారిశ్రామిక పేటలు సమావేశమై పారిశ్రామిక నగర నిర్మాణం, పరిశ్రమల స్థాపన సమస్యలను గురించి చర్చించారు. పారిశ్రామికాభివృద్ధియందు కార్యక్రమంలో పాల్గొనడానికి 27 మంది సభ్యులుగా చేరారు. దేశంలోని వివిధ ప్రాంతాలలోను, కొన్ని జిల్లాలలోను జరిగిన పారిశ్రామికాభివృద్ధిని శ్రీరాజగోపాలరావు వివరించారు. శ్రీకాకుళం అసిస్టెంటు ఇండస్ట్రియల్ అసిస్టెంటు డైరెక్టరు శ్రీ వాసుదేవరావు ప్రభుత్వం, బ్యాంకులు ప్రత్యేకసంస్థలు చేయగల సహాయాన్ని వివరించారు. (స్వ. వి.)

పాఠశాలలకు రక్షాభండారు సరఫరా

కేంద్రప్రభుత్వ నిర్ణయం

న్యూఢిల్లీ, నవంబర్ 4: అనేక శతాబ్దాల భారతీయ సంస్కృతిని ప్రతిబింబింపజేసే శిల్పాలదొంతుక్కి, ఇతరకళాఖండాలయొక్క నమూనాలను ఈ ప్రభుత్వ శాస్త్రీయ సాంస్కృతిక శోధనా వ్యవహారాల మంత్రిత్వశాఖ తగు తీర్మానం చేయించి, ప్రభుత్వానికి సంపటానికి సిద్ధమైంది. ఈ నమూనాలను జిల్లాలలోని పాఠశాలలకూ, ఇతర సంస్థలకు రాష్ట్రప్రభుత్వం అందచేయాల్సి ఉంటుంది.

సామాన్య ప్రజలకు ముఖ్యంగా బాలబాలికలకు మనదేశపు సాంస్కృతికోన్నతత్వాన్ని, సంప్రదాయాన్ని తెలియచెప్పటమే ఈ నమూనాల పంపిణీలోని ఆంతర్యం. ఈ పద్ధతిమూలంగా బాలురకు ప్రదర్శన శాలలయందు ఆసక్తి వృద్ధి అవుతుంది.

గత రెండు సంవత్సరాలలో దేశంలోని శతాధిక ప్రదర్శనశాలలకు దాదాపు 38 లక్షల రూపాయలను కేంద్రప్రభుత్వం ఇచ్చి ఉంది. ఈ ధనాన్ని అయా ప్రదర్శనశాలల అభివృద్ధికి, ఆ ప్రదర్శనశాలల్లోని శిల్పాల చిత్రాలను తిదితర వస్తువులకు సంబంధించిన చరిత్రలను ప్రచురించటానికి వినియోగించటం జరిగింది.

పశుసంపదపట్ల ఇతోధిక శ్రద్ధ

కట్టూ విజ్ఞప్తి

భోపాల్, నవంబరు 7: పశువులకు వ్యాధులు సోకకుండా తగుజాగ్రతలు వహించాలని, పాలు బాగా ఇవ్వనట్లుగా వాటినిపోషించాలనిమధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కైలాస నాథ కట్టూ నేడు విజ్ఞప్తిచేశారు.

పశువుల పొదుదువ్యాధి నివారణోద్యోగుల ద్వితీయ సమావేశాన్ని ప్రారంభిస్తూ శ్రీ కట్టూ ఇంకా ఇలా ప్రసంగించారు:

"గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో పశుసంపద పాత్ర ప్రముఖమైనది. వ్యవసాయోత్పత్తికి దీనికి అతి సన్నిహితసంబంధమున్నది. పశుగ్రాసం కొరతపడినా, వ్యాధులు సంభవించినా, వ్యవసాయోత్పత్తి దెబ్బతింటుంది. మేలు జాతి పశువులు విశేషంగావున్న భరతదేశం ఇంకా విదేశాలనుంచి పాలపిండి తెప్పించుకోవటం సిగ్గుచేటు."

రాష్ట్ర ఆర్థికమంత్రి శ్రీ గంగ్వాల్ అగ్రక్షతతివహించారు.

జపాన్ యువరాజ దంపతుల ఆగమనం

కలకత్తా, నవంబరు 12: జపాన్ యువరాజు అకిహితో భార్య సమేతంగా నేటి రాత్రి ఇక్కడికి ప్రత్యేక విమానంలో వచ్చారు. మధ్యాహ్నం 12-30 గంటకు "ది సిటీ ఆఫ్ అశోక" డెండం విమానాశ్రయంలో దిగింది.

జపాన్ రాజకుటుంబ సభ్యులు భారత్‌ను సందర్శించడం యిదే ప్రథమం. 2 దినాలుపనగరంలో అనధికారపర్యటన చేస్తారు. సోమవారం ఉదయం రాజదంపతులు టెహరాన్‌కు బయలుదేరుతారు. ఇరాన్ ఇస్పోపియాలనుండి తిరిగి వచ్చిన తరువాత అధికారరీత్యా భారతి సందర్శన ప్రారంభమవుతుంది. పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం తరపున చీఫ్ సెక్రటరీ శ్రీ ఆర్. సి. హజ్ యువరాజ దంపతులకు స్వాగతం చెప్పారు. గవర్నర్ కుమారి పద్మజనాయుడు తరపున యువరాజ దంపతులను పూలమాలలతో అలంకృతులను చేశారు.

కొత్త పేట భూమితనఖా బ్యాంకు

ముంగండ, నవంబర్ 7: కొత్తపేట తాలూకా ఏర్పడి పది సంవత్సరాలకు సైగాఅయినా సహకారభూమి-తనఖా బ్యాంకుమాత్రం రాజోలులోనే ఉంది. కొత్తపేట తాలూకాకు ప్రత్యేకంగా భూమి తనఖాబ్యాంకు ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం ఇప్పుడు అనుమతించింది. ఈ సహకారభూమి తనఖా బ్యాంకుకు నవంబరు 1 ఉదయం కొత్తపేటలో భూమి తనఖా బ్యాంకుల డిప్యూటీ రిజిస్ట్రారు శ్రీ కె. నరసింహమూర్తి (రాజమండ్రి) ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంలో జరిగిన సభకు బ్యాంకు అధ్యక్షులుగా నియమించబడిన శ్రీ అయ్యగారి సుబ్బ

మహబూబ్‌నగర్ పంచాయతీ సమితి ప్రథమ వార్షికోత్సవాన్ని రాష్ట్రీయ వ్యవహారాలమంత్రి శ్రీ మందుముల నరసింగరావు ప్రారంభించినప్పటి చిత్రం

సచివాలయంతో శాఖాధిపతుల కార్యాలయాల విలీన పథకం

ఉన్నితన్ సంఘం నివేదిక: మరికొన్ని వివరాలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 13 "ఆంధ్ర రాష్ట్రము ఏర్పడిన తరువాత, తెలంగాణా జిల్లాలు ఆంధ్రరాష్ట్రముతో విలీనము అయిన తరువాత పరిపాలనా పాటవం క్షీణించిపోయింది ఇంగ్లీషు తెలియని గుమాస్తాలు, ఉర్దూ తెలియని గుమాస్తాలు అనేకంగా వున్నారు పరిపాలనా నిబంధనలు ఆంధ్రలో ఇంగ్లీషులో తెలంగాణాలో ఉర్దూ, ఇంగ్లీషులలో వున్నాయి. దీనిని సంస్కరిస్తున్నారు పరిపాలన సరిగా జరుగుటకు సిబ్బందికి దీని పరిచయం అత్యంత అవసరం" అని పరిపాలనా సంస్కరణల సంఘంవారు అభిప్రాయ పడ్డారు

ఒక ఆదర్శ కార్య ప్రమాణము సచివాలయాన్ని రద్దుచేసి శాఖాధిపతుల ద్వారానే పరిపాలనను సాగించవచ్చునని సూచించారు గాని, ఆ సూచనను ఆచరణ సాధ్యముగాదని సంఘమువారు తిరస్కరించారు.

సచివాలయం, శాఖాధిపతుల కార్యాలయం విలీనము మూడుదశలలో పూర్తికావాలని సూచించారు మూడవదశలో సచివాలయం, శాఖాధిపతుల కార్యాలయాల విలీనం పూర్తిఅవుతుంది విలీనమువల్ల కార్యదర్శులద్వారా అజమాయిషీ సక్రమంగా జరిగే సావకాశము వుండదనే విమర్శను కూడా సంఘంవారు జాగ్రత్తగా గమనించారు శాఖాధిపతికి, కార్యదర్శికి ప్రభుత్వానికి తిమతము అభిప్రాయాలను సూచించేపిలు వుండాల్సిన అవసరాన్ని గుర్తించారు శాఖాధిపతుల ప్రతిపాదనలను సచివాలయంలో క్రిందిస్థాయిలో పరిశీలన జరిగేపద్ధతిని విరమించటం అవసరమని చెప్పారు ఈలోపమును తొలగించేనిమిత్తము కూడా తాము శాఖాధిపతుల కార్యాలయాలను సచివాలయంలో విలీనముచేయాలని సూచించినట్లు సంఘంవారు తెలియజేశారు

పంచవర్ష ప్రణాళికలఆమలు, అధికార వికేంద్రీకరణవలన ఈమార్పు అవసరమనీ ఇది క్రమంగా అమలుజరిగాలని పరిపాలనా సంస్కరణలసంఘం వారు భావించారు.

వ్యవసాయశాఖ డైరెక్టరు, పశుగణాభివృద్ధి డైరెక్టరు, ప్రజారోగ్య ప్రధాన ఇంజినీరు, సమాకారం విద్య, విద్యుచ్ఛక్తి, మత్స్యశాఖ, అడవులు, రవాణాదార్లు, పరిశ్రమలు, కార్మికశాఖ, స్థానికపాలన, వైద్యశాఖ నాగార్జున సాగర్ ప్రాజక్టు, పోలీసు, ప్రజారోగ్యము, పబ్లిక్ వర్క్స్ (ఇరిగేషన్, భవనాలు) సాంఘిక సంక్షేమం, సాంకేతిక విద్యాశాఖలకు సచివాలయం హోదా ఇవ్వాలని సిఫార్సుచేశారు

ఆయా శాఖలలో అదనము, జాయంటు లేక డిప్యూటీ కార్యదర్శి హోదాలలో శాఖాధిపతులకు సచివాలయం హోదా ఇవ్వాలన్నారు

అదనపు అభివృద్ధి కమిషనర్, సమాచారశాఖ డైరెక్టర్లకు ఈ హోదా ఇప్పుడే వున్నదని, ఈ ఏర్పాటు బాగానే పని చేస్తోందని సంఘంవారు భావించారు కార్యదర్శి, శాఖాధిపతి ఏకాభిప్రాయంతో వున్న ఫైళ్లను శాఖాధిపతి వానిని సరాసరి మంత్రికి పంపవచ్చు. ఇది విలీనములో మొదటదశ

రెండవదశలో ఫైళ్లు పరిశీలన శాఖాధిపతి కార్యాలయంలోనో, సచివాలయంలోనో ఏదో ఒకచోట పరిశీలన జరుగుటకు వీలుగా సచివాలయంలో పనిని పునర్విభజన చేయాలి

గుమాస్తాలు, పుత్తిర్యలకు సూచన ఇచ్చేవిధముగా వ్రాయకూడదు కేసు వివరాలను పూర్తిగా ఇవ్వాలి ప్రస్తుతము పని అంతా గుమాస్తాలు చేస్తారు ఉద్యోగులు సంతకాలు మాత్రం పెడతారనే వాడుక వుంది దానిని తొలగించాలి

మూడవదశలో శాఖాధిపతుల కార్యాలయాలను పూర్తిగా సచివాలయంతో విలీనముచేసి వానిని సచివాలయం ఆవరణలోనే ఏర్పాటుచేయాలి

ఈ మార్పువలన కొంత సిబ్బంది అదనముగా కనిపించవచ్చును కొన్ని తృతీయ ప్రణాళికలో ఉద్యోగ అవకాశాలు చాలా వున్నందున సిబ్బందిని తీసివేయవలసిన అవసరం వుండదు గుమాస్తాల సంఖ్యతగ్గి ఉద్యోగులసంఖ్య పెరిగే విధముగా సిబ్బంది మార్పులు జరగాలి గుమాస్తాలు, సూపరింటెండెంట్లు కేసును తయారు చేయాలి. ఆలోచనాబాధ్యతను ఉద్యోగులకు వదిలివేయాలి నిర్ణయాలు వివిధ శాఖల్లో ఉన్నతస్థాయిలో జరగాలి సాధారణముగా ఒక అసిస్టెంటు కార్యదర్శికింద మూడుశాఖలు వుండకూడదు అసిస్టెంటు కార్యదర్శులను అధికంచేస్తే ఖర్చుతగ్గి పరిపాలన సమర్థవంతముగా జరుగుతుందనికూడా పరిపాలనా సంస్కరణ సంఘంవారు అభిప్రాయపడ్డారు.

"ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాత సిబ్బంది సమర్థత క్షీణించిపోయింది ఉద్యోగులపని తృప్తికరముగాలేదు ఇటీవల ప్రభుత్వము అసమర్థులైన సిబ్బందికి గిరిగుడుఅయ్యే అవకాశము ఇవ్వాలని వుద్దేశించి చేసిన చట్టాన్ని తీసివేయటం కూడా పరిపాలనా సంస్కరణ సంఘంవారు అభిప్రాయపడ్డారు.

మరమగ్గాలకు ప్రోత్సాహం

ఉత్తరప్రదేశ్ నిర్ణయం

లక్నో, నవంబర్ 10 చేనేత రంగంలో ఒక పవర్ మగ్గం పథకాన్ని ప్రవేశపెట్టటానికి ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది రెండవ ప్రణాళికాంతానికి 750 పవరుమగ్గాలూ, వాటికి సూటు సరఫరా చేసేందుకు వాలను సూటు ఉత్పత్తి యంత్రాగారాలు ఉత్తరప్రదేశ్ చేనేత సహకార రంగంలో స్థాపించబడతాయి.

ఈ పథకంక్రింద ప్రతి సహకార సంస్థకు 15 పవర్ మగ్గాలకు లోపున సరఫరా చేస్తారు

ప్రతి ప్రాథమిక సహకార సంఘానికీ మగ్గాలూ విద్యుత్ మోటారూ కొనుక్కోవటానికి 2500 రూపాయిలు అప్పు ఇస్తారు. 1000 పెట్టుబడి ఇస్తారు

సూటు ఉత్పత్తి ఫ్యాక్టరీల కొక్కక్క దానికి 129750 రూపాయల గ్రాంటుఇస్తారు యంత్రాలు కొనుగోలు చేయటానికి ఋణంకూడా ఇస్తారు.

అన్ని దేశీయ బాషలకు ఒకే సంస్థ అవసరం

ఉపముఖ్యమంత్రి రంగారెడ్డి సూచన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 13 దేశములోని వివిధభాషలకు ఒకేసంస్థ వుండాలని,ఆసంస్థలోఅన్నికళాశాలవారికిప్రాతినిధ్యము వుండవచ్చుని ఉపముఖ్యమంత్రి శ్రీ కె వి రంగారెడ్డి చెప్పారు.

మల్లేపల్లిలోని అన్వరుల్ కళాశాలలో ఉర్దూ, అరబిక్, తెలుగు, హిందీభాషా సంఘాలకు ప్రారంభోత్సవం జరుపుతూ యీవాడు భాషాసమస్య జాతికి పెద్ద సమస్య అయిందని శ్రీ రంగారెడ్డి అన్నారు. మాతృభాషను అభివృద్ధిచేసుకోవలసిన అవసరమైనదనూ, జాతీయభాషను పెంపొందించి, ఇతరభాషలపట్ల సహనం చూపవలసిన అవసరం వుందన్నారు

కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ సయ్యద్ అలిఅక్బర్ ఉపముఖ్యమంత్రికి స్వాగతం చెప్పారు ఉర్దూసంఘం కార్యదర్శి శ్రీ హబీబుర్‌రహమాన్ వందనము లర్పించారు.

నికరాగ్వాలో విప్లవం అణచివేత

మనాగ్వా(నికరాగ్వా),నవంబరు12 నికరాగ్వా గార్డియా జాతీయదళాలు విప్లవకారులను ఓడించివేశాయని నేడు ప్రకటించబడింది.

రాజధాని మనాగ్వాకు దక్షిణాన వున్న జినోటెపె, బరియంబాటొన్‌లపై విప్లవకారులు నిన్న దాడిచేశారు

క్యూబాదాయకుడు డా॥ కాస్ట్రో ప్రోద్బలంతో పొరుగు కేంద్ర అమెరికా రిపబ్లిక్‌లు, కోస్టారికా, హోండురాస్‌లనుండి దాడి ప్రమాద మున్నంగున అధ్యక్షుడు సొమోజా నేటి మంత్రివర్గ సమావేశంలో పైనికకాసనం ప్రకటించారు

ఇంజినీరింగ్ పరీక్షా ఫలితాలు

తిరుపతి, నవంబరు 13 శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం 1960 సెప్టెంబరులో జరిపిన ఇంజినీరింగ్ మొదటి సంవత్సరం పరీక్షలో ఈ సంబర్లుగల అభ్యర్థులు ఉత్తీర్ణులయ్యారు

పార్టు 11 డ్రాయింగ్ లో ప్యాసైనవారు. 44, 51, 57, 60, 64.

రాష్ట్రీకాంగ్రెసు కార్యవర్గనిర్మాణం

పల్లంరాజుకు స్వేచ్ఛ ఇవ్వాలని శ్రీ పాగా పుల్లారెడ్డి విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, నవంబరు 13 —

ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులుగా ఎన్నిక అయ్యే శ్రీ పల్లంరాజుగారికి పంపను పక్షపాతరహితముగా, సమర్థవంతముగా నడుపుటకు అవసరమైన సర్వ సౌకర్యాలు కల్పించవలసిందిగా కోరుతూ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నీలం సంజీవరెడ్డికి ప్రదేశ్ కాంగ్రెసు సభ్యుడు శ్రీ పాగా పుల్లారెడ్డి ఒక లేఖ వ్రాశారు.

కాంగ్రెసులోని అన్ని వర్గాలకు సంతృప్తిని కలిగించే నిమిత్తము అయిదారుగురిని తమ ఇష్టమువచ్చిన వారిని కార్య నిర్వాహకులుగా తీసుకొనుటకు శ్రీ పల్లంరాజుగారికి అనుమతి ఇవ్వాలని కూడా కాంగ్రెసు అధ్యక్షునికి వ్రాసిన లేఖలో శ్రీ పుల్లారెడ్డి సూచించి, కాంగ్రెసు కోపము జీవితాన్నంతను వినియోగించిన వృద్ధ కాంగ్రెసు వాది శ్రీ పల్లంరాజుగారిని అధ్యక్షపదవికి ఎంచినందుకు సంతోషం, సంతృప్తిని వెల్లడించారు

కాంగ్రెసులోని రెండు వర్గాలనుంచి చెరో పదిమందిని కార్యవర్గానికి తీసుకోవాలని శ్రీ పల్లంరాజుగారు చేసిన సూచన సబబుగా వుందని కూడా కాంగ్రెసు అధ్యక్షునికి శ్రీ పుల్లారెడ్డి చెప్పారు

శ్రీ పల్లంరాజు, కాంగ్రెసులోని రెండు వర్గాల ప్రతినిధులను, తదితర కాంగ్రెసు పెద్దలను సమావేశపరిచి సంస్థలో ఏర్పడిన ప్రతిష్టంభనను శీఘ్రంగా తొలగించవలసిందిగా కూడా శ్రీ పుల్లారెడ్డి సూచించారు.

ఉదజని బాంబునుంచి విద్యుచ్ఛక్తి

వాషింగ్టన్, నవంబర్ 12 కాలిఫోర్నియా విశ్వవిద్యాలయపు లేబరటరీలో "హైడ్రోజన్ బాంబు" నుంచి విద్యుచ్ఛక్తిని అవిరికన్ శాస్త్రజ్ఞులు ఉత్పత్తి చెయ్యకలిగారు

ఒక ఘనపుటంగుళం ఉదజనిని వాయు బొట్టిలో పెట్టేగు సూర్యమండలం మధ్యలో వుండే వేడికంటె హెచ్చువేడి-మూడున్నర కోట్ల సెంటిగ్రేడ్ డిగ్రీల ఉష్ణం అప్పుడు జనిత్తమైనది అదే సమయంలో ఉదజని అణువులనుంచి సెకండులోని వెయ్యవవంతులో 30 లక్షల వోల్టుల విద్యుచ్ఛక్తి ఉత్పాదితమైనది సముద్రజలం నుంచి ఉత్పత్తి చెయ్యగల హైడ్రోజన్ గ్యాసునుంచి విద్యుచ్ఛక్తిని అపారంగా ఉత్పత్తి చెయ్యవచ్చునని ఈ పరిశోధనలు నెల్లడచేసినవి

వలసరాజ్యాల సమాచారం ఆలస్యంలేకుండా అందించాలి

పోర్చుగల్‌కు సమితి సంఘం ఆదేశం

ఐక్యరాజ్యసమితి, నవంబర్ 12 గోవాతోసహా 9 వలస రాజ్యాలకు సంబంధించిన సమాచారాన్ని ఆలస్యము చేయకుండా పోర్చుగల్ సమితికి అందజెయ్యాలని సమితి ధర్మకర్తృత్వసంఘం నేడు ఉదయం కోరింది

పోర్చుగల్ వివరాలు అందజేయకతప్పదని ధర్మకర్తృత్వసంఘం అంగీకరించిన తీర్మానం ప్రకటించింది

లిస్బన్ మేయర్ నాయకత్వాననిరసన ప్రదర్శన

లిస్బన్, నవంబరు 12 వలస రాజ్యాల విషయంపై చర్చసందర్భంలో సమితి ధర్మకర్తృత్వ సంఘంలో పోర్చుగల్ ప్రభుత్వాన్ని విమర్శించినందుకు, లిస్బన్ మేయర్ శ్రీ గేడియర్ ఫ్రాంకా బోర్జెస్ లక్షమందిని పోగుచేసి నేషనల్ అసెంబ్లీ భవనముందు నిరసన ప్రదర్శన జరిపారు.

ఈ జనంలో వివిధ మునిసిపాలిటీల ప్రతినిధులు, వలస రాజ్యాల వాళ్లు ఉన్నారు

మార్చిలో కామన్వెల్తు ప్రధానుల సభ

కెనడాప్రధాని సూచన

అట్టావ, నవంబర్ 11 "వచ్చే సంవత్సరంనుండి మార్చిలో వార్షిక సమావేశం జరిపేందుకు కామన్వెల్తు ప్రధానులు అంగీకరిస్తారని భావిస్తాను" అని కెనడా ప్రధాని శ్రీ జాన్ డిఫెన్‌బేకర్ నేడు చెప్పారు.

"వచ్చేమార్చి సమావేశంలో కామన్వెల్త్, ప్రపంచ వ్యవహారాలు చర్చించబడుతవి. అన్నిదేశాలకు ఆమోదయోగ్యమైన సమావేశదినాన్ని నిర్ణయించేందుకు బ్రిటిష్ ప్రభుత్వం సభ్యదేశాల నాయకులతో సంప్రతిస్తున్నది" అని శ్రీ డిఫెన్‌బేకర్ పత్రికా విలేఖరులకు తెల్పారు.

విజ్ఞానశాస్త్రం ఆధ్యాత్మికత

వినోబా భావే సలహా

జబ్బల్‌పూర్, నవంబర్ 12 మానవ శ్రేయస్సుకు విధ్యాత్మికతతో విజ్ఞాన శాస్త్రాభివృద్ధిని సమన్వయ పరచటం అవసరమని శ్రీ వినోబా భావే నొక్కివక్కాణించారు

ఉపాధ్యాయులు, పండితుల సంయుక్త సమావేశంలో ఉపన్యసిస్తూ "నిర్మాణాత్మకమైన విజ్ఞాన పరిజ్ఞానోపయోగానికి ఆధ్యాత్మికత సహాయశక్తి" అని భూదాన నాయకుడు శ్రీ భావే చెప్పారు

"నేటి ప్రపంచంలో విజ్ఞానము, ఆధ్యాత్మికత, సాహిత్యము ముఖ్యము విద్యార్థుల బోధనా విషయాల్లో వీటికి స్థానముండాలి" అన్నారు

అసభ్య చిత్రాల వ్యతిరేకోద్యమం

జబ్బల్‌పూర్, నవంబర్ 12 అఖిల భారత సర్వసేవా సంఘ కార్యవర్గము నేడిక్కడ శ్రీ భావేకుటీరములో సమావేశమై ఇటవల ఇండోరీలో అసభ్య సినిమా పోస్టర్లపై పరోక్షోదయ కార్యక్రమాలు జరిపిన వ్యతిరేక ఉద్యమాన్ని సమీక్షించింది

"ఉద్యమ సందర్భంగా ఉత్పన్నమయే న్యాయ సంబంధమైన సమస్యలపై సంప్రతించేందుకు ప్రధాని నెహ్రూ శ్రీ పంత్ ల వద్దకు ఒక ప్రతినిధివర్గం వెళ్లాలి ఈ ఉద్యమంలో శ్రద్ధవహించి, దీన్ని బలపరచనూ ప్రజలకు విజ్ఞాపన ప్రకటనలు చేయవలసిందిగా ఉన్నతి నాయకులను కోరాలి"

ఉద్యమ నిర్వహణలో తుది నిర్ణయాధికారము శ్రీ భావేకుటీరాలనే కార్యవర్గం నిర్ణయించింది.

ఉప్పుడు బియ్యం వాడకాన్ని ఎక్కువ చేసేందుకు పథకం

మిల్లులకు బుణ సౌకర్యం: అదనంగా 5 లక్షల టన్నులు లభిస్తాయని అంచనా

న్యూఢిల్లీ, నవంబర్ 12 మూడవ ప్రణాళికలో రక్షిత ఆహారపదార్థాలను ఉత్పత్తిచేసి, వాటిని ఉపయోగించేందుకు కేంద్ర ఆహారశాఖ ఒకపథకాన్ని తయారు చేసింది. బియ్యాన్ని ఉప్పుడు బియ్యంగానేగి, తద్వారా బియ్యము పోషకశక్తిని వృద్ధిపరచాలని ఈ పథకం ఉద్దేశ్యము దేశంలో ఉత్పత్తి అయ్యే బియ్యాన్ని ఉప్పుడు బియ్యంగా మారుస్తే సుమారు 5 లక్షల టన్నుల బియ్యం అదనంగా లభ్యమవుతుందని అంచనా వేశారు.

క్రొత్తపద్ధతులు ననుసరించడంలో ఆసక్తిగల్గి, ఆర్థిక స్థోమతిలేని మిల్లులకు ఈ పథకంక్రింద ఋణాలు యివ్వబడుతవి.

ఒక్కొక్క రాష్ట్రంలో ఉప్పుడు బియ్యంగా మార్చే మంచిపద్ధతుల ప్రదర్శన విభాగాన్ని కూడా ఏర్పాటు చేయాలని ప్రతిపాదించబడినది

జర్మనీ సమస్య

సంప్రతింపుల ద్వారానే తేలాలని కృశ్చేవ్

లండన్, నవంబరు 12 జర్మనీశాంతి ఒడంబడికసమస్య సంప్రతింపులద్వారా పరిష్కారం కావాలనే రష్యా కోరుతున్నదని శ్రీ కృశ్చేవ్ అన్నారు

ఈ సమస్య సత్వర పరిష్కారానికి మార్గాలను అన్వేషించేందుకు, ఇంగుకు సంబంధించిన ఇతర దేశాలతో కలిసి కృషి చేయటానికి సోవియట్ యూనియన్ సిద్ధంగా వున్నదని కూడా శ్రీ కృశ్చేవ్ అన్నారు

బర్లిన్‌లో జర్మనీ సమస్యను గూర్చి చర్చించేందుకు జరుగుతున్న ఒక అంతర్జాతీయ విద్యార్థి గోష్ఠికి పంపిన సందేశంలో ఆయన ఈవిషయాలు తెలిపారు

మంత్రుల కార్యక్రమాలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, నవంబర్ 18 ఉపముఖ్యమంత్రి శ్రీ కె వి రంగారెడ్డి నవంబరు 14 వ తేదీన చేదెళ్లు వెడతారు ఆ మర్నాడు ఆలేరు, జీడికల్లు వెడతారు.

ప్రణాళికల మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి 14 వ తేదీన భువనగిరి, నల్లొండ వెడతారు 15 వ తేదీన వీర్వెల్లో రేడియో గ్రామీణ కార్యక్రమాల వార్షికోత్సవానికి అధ్యక్షతవహిస్తారు 19 వ తేదీన మంత్రి ధన్వాడ సంస్థానతీ సమితికి ప్రారంభోత్సవం జరపుతారు.

యు. పి. కాంగ్రెస్ వ్యవహారం

రాజీనామాపై సంపూర్ణానంద్ పునరాలోచన: పార్టీకి హామీ

కొత్తనాయకుని ఎన్నికతర్వాత వైదొలగుతానని వెల్లడి

లక్నో, నవంబర్ 12 ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టర్ సంపూర్ణానంద్ శాసనసభ కాంగ్రెస్ పక్ష సమావేశానంతరం విలేఖరులతో మాట్లాడుతూ నవంబర్ 29 వ తేదీన శాసనసభ కాంగ్రెస్ పక్షం కొత్తనాయకుని ఎన్నుకొన్న పిమ్మట గవర్నర్‌కు తన రాజీనామా పత్రం అందజేయగలనన్నారు

"ఆ సమావేశంలో మీకు తిరిగి నాయకుడుగా ఎన్నుకోబడితే ఏం చేస్తారు?" అని ఒకవిలేఖరి ప్రశ్నించగా ఆయన సమాధానమివ్వలేదు

శాసనసభ కాంగ్రెసు పక్ష నాయకత్వానికి రాజీనామాను డాక్టర్ సంపూర్ణానంద్ నేడు పార్టీసమావేశంలో సమర్పించిన విషయం పాఠకులకు విదితమే.

పునరాలోచన

తన నాయకత్వం పట్ల పార్టీ సభ్యులు ఒకరిద్దరు కాక అనేకమంది అసంతృప్తి వ్యక్తంచేసినందున తన నిర్ణయం విషయమై పునరాలోచన జరుపగలనని డాక్టర్ సంపూర్ణానంద్ అన్నారు. తాను రాజీనామా యివ్వడమంటే మొత్తం మంత్రివర్గం రాజీనామా చెయ్యడమేనని నేటి సమావేశంలో వాగ్రహించారు. రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుపదవి ఎన్నికల పిమ్మట తన వంటి గుణగణాలు కలవారు రాజీనామా చెయ్యక తప్పదని పేర్కొన్నారు కూడా

శ్రీమాలి పారిస్ ప్రయాణం

న్యూఢిల్లీ, నవంబర్ 2 నవంబర్ 14-న పారిస్‌లో ప్రారంభంకానున్న ప్రపంచ వైజ్ఞానిక సమితిలో భారత ప్రతినిధివర్గానికి నాయకత్వం వహించటానికిగాను కేంద్ర విద్యామంత్రి శ్రీ కె. యల్ శ్రీమాలి బొంబాయిమీదుగా పారిస్‌కు బయలుదేరివెళ్ళారు.

నగల చోరీకి ముగ్గురి అరెస్టు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, నవంబర్ 18 గణేష్ కంపెనీలో మూడు వేల రూపాయల నగల చోరీ సందర్భమున నగర పోలీసులు యూసఫ్‌ఖాన్, ఆహమ్మద్ మియాన్, సయ్యద్ ఇబ్రహీం అనే ముగ్గురిని నిన్న అరెస్టు చేశారు పోయిన సొత్తులో వెయ్యి రూపాయల విలువగల నగలు దొరికాయి

ఆల్‌కీస్

కడుపులో కలిగే వాయువులను, అజీర్ణమును, కడుపు నొప్పులను శీఘ్రముగా నివారింపజేయుటకు ఆల్‌కీస్ 15 నయా పైసలు మాత్రమే

GENERAL PHARMACEUTICALS PRIVATE LIMITED
Liberty Building, New Marine Lines, Bombay 1.

ASP/GP 8.

లావణ్య

క్రొత్తదైన టాయిలెట్ సబ్బు

మిక్కిలి అందమైన మిక్కిలి సౌందర్యమైన దేహ కాంతికి

లావణ్యయొక్క సౌమ్యమైన మడుతలు గొలిపే సువాసనలు మిమ్ములను రోజంతా యౌవనవంతమగను, తాజాగను నుంచును

స్వస్తిక్ ఆయిల్ మిల్సు లిమిటెడ్ బొంబాయి

Shilpi S.O.M. 21 TEL

మీరు ముసలివారౌతారు లరోజు రాక తప్పదు ఆ వృద్ధాప్యంలో. ఆనాడు — యింటిదగ్గరే కూర్చుని మనుమలతో ఆడుకుందామనో బహుశా మీకు కలుగవచ్చు గ్రామ దాపడికో (లేక వంతలోకో) వెళ్లి కాస్సేపు కాలక్షేపం చేద్దామనుకోవచ్చు.

శ్రాంతి-విశ్రాంతి

వచ్చే సంవత్సరం పంటలకోసం యీ సంవత్సరమే విత్తనాలను జాగ్రత్తపరుస్తారు అలాగే మీ వృద్ధాప్యంలో జీవితం సుఖంగా గడపడానికి మీరు యిప్పటినుండీ జాగ్రత్తపడాలి. మీ కుటుంబానికి తగిన ఆర్థిక రక్షణ కలిగించడమేగాక మీ వృద్ధాప్యంలో తగు ఆదాయం వచ్చుటకు గల మార్గదర్శి జీవిత బీమా ఒక్కటే!

ఇది మీకు తెలుసా? — ప్రతి సంవత్సరం జీవిత బీమా కార్పొరేషను పట్టాలపై చెల్లించే మొత్తాలలో - ప్రతి రూపాయికి దెబ్బై అయిదు న॥ పైసలు సజీవులైన పట్టాదారులకే ముట్టుచున్నది

UC-CB-12

జీవిత భీమా — మీరు బీమా చేసిననాడే మీకు రక్షణ కలుగుతుంది

కొండజిల్లాల ప్రత్యేక రాష్ట్రం

కరీంగంజ్, నవంబర్ 7 : కొండ జిల్లాలకు ప్రత్యేక జిల్లాలను ఏర్పరచే ప్రతిపాదనను బలపరుస్తూ మిజో జిల్లాలోని విజాల్ లో నవంబర్ రెండు మూడు తేదీలలో జరిగిన అఖిలపక్ష సమావేశంలో తీర్మానించటం జరిగిందని నేడు ఇక్కడ తెలియవచ్చింది. విజాల్ ఇక్కడికి 139 మైళ్ళదూరాన ఉంది.

ఈ ప్రత్యేక రాష్ట్రం కొండజిల్లాల స్వతంత్రసమాఖ్య ప్రాతిపదికగా ఏర్పాటుకావాలనీ త్రిపుర మణిపూర్ కాచార్ జిల్లాలకు మాత్రం ఈ సమాఖ్యలో చేరటానికి గానీ చేరకుండటానికి గానీ స్వేచ్ఛ యివ్వాలనీ ఈ అఖిల పక్షసభ తీర్మానించినట్లు తెలుస్తున్నది.

నటీనటులు

సినిమాల్లో పట్టించగోరు స్త్రీ పురుషుల ఫోటోలు మా తెలుగువారికోసం వేసుకోండి వివరములకు సంప్రతించండి కేబ్, మద్రాస్-5 పోస్టుబాక్స్ P స్టాంప్ పంపాలి.

సి. పి. డబ్ల్యు.డి పాండిచ్చేరి

ఈ క్రింద తెలిపిన పనులకు టెండరు ఫారములు జారీచేయు కడపటిదినము 28-11-60 తేదీవరకు పొడిగింపబడినది. టెండర్లు 30-11-60 తేదీ మా॥ 11 గంటల వరకు అందుకొనబడి, అదేదినము మా॥ 8-15 గంటలకు తెరవబడును.

"పాండుచ్చేరి మెడికల్ కాలేజి మరియు హాస్పిటల్ బిల్డింగులు కట్టు విషయమై"

1. కాలేజి బ్లాకు కట్టుట.
2. కాలేజి బ్లాకు గ్రూప్-I కట్టుట.
3. కాలేజిబ్లాకు గ్రూప్-II కట్టుట.

ఇతర వివరములు మార్పులు లేకుండ గలవు. టెండరుఫారములు, వివరములు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, పాండిచ్చేరి సెంట్రల్ డివిజన్, సి. పి. డబ్ల్యు. డి., 125/1, వ్యాపారి వీధి, పాండిచ్చేరివారి ఆఫీసు దినము లన్నింటిలో 28-11-60 తేదీ మా॥4 గంటలవరకు తీసికొనవచ్చును.

మీకు కావలసినవి

జీవిత రహస్యాలు :- ఈ పుస్తకంలో మీ దాంపత్య జీవితాన్ని పరిపూర్ణ ఆనందమయం చేసుకోడానికి మీరు వెంటనే తెలుసుకోవలసిన అనేక కొత్త రహస్యాలున్నాయి. వెల రు. 3-50

యువతి :- యువతులనుగురించి మీ రెప్పుడు కని విని ఎరుగని అనేక కుతూహల విషయాలమయం. వెల రు. 3-50

సంతానం :- దాంపత్య జీవితాన్ని గడుపుతూ కూడా సంతానం నిరోధానికి 22 సవిత మార్గాలు. వెల రు. 3-50

అమ్మకి రహస్యాలు :- మీ ఆదాయాన్ని ఎక్కువచేసుకోవటానికి అనేక కొత్త దార్లు. వెల రు. 6

ఆత్మజ్ఞానము :- శరీరాంతరం ఆత్మనుగురించి, ఇదివరకెవ్వరికీ తెలియనివి, పరిశోధకులు కొత్తగా కనుగొన్న అద్భుత విషయాలు. వెల రు. 2-50

ఉద్యోగదర్శిని :- మనదేశంలో గల అన్ని రకాల ఉద్యోగాలు, కావలసిన అర్హతలు, పొందే మార్గాలు. వెల రు. 5

పైవాటి రచన : ఎ. ఎన్. మూర్తి, ఎం. ఏ. డబ్బు ముందుగా పంపనవసరం లేదు. పోస్టుఖర్చులు ఉచితం. దేశసేవ ప్రచురణలు, ఏలూరు (ఆంధ్ర)కు ఉత్తరం వ్రాస్తే వి. పి. పోస్టు ద్వారా మీ యింటికి పంపబడును. SWASTIK

ఎన్‌సిసి ఆఫీసర్స్ ట్రెయినింగ్ యూనిట్ ద్వారా క్రమమైన సైనికోద్యోగములు

ఎన్ సి సి ఆఫీసర్ల ట్రెయినింగ్ యూనిట్, ఎన్ సి సి కేడెట్లు అసలు సైన్యములో కమిషన్ పొందుటకు సహకరించును. శిక్షణకాలము మూడు ఏండ్లు కానీ ఆర్మీవింగ్ "బి" లేక "సి" సర్టిఫికేట్లు పొందియుండు కేడెట్లకు రెండు యేండ్లే. ఈ శిక్షణ నూర్పులు చదువులకు అడ్డురావు.

ఈ శిక్షణలో చేరుటకు అర్హతలు :- వయస్సు : 16 నుండి 19 యేండ్ల మధ్య వుండవలెను. సాంకేతిక శాఖలకు 17 నుండి 20 యేండ్ల మధ్య వుండవలెను. వైద్యశాఖకు 27 యేండ్లలోపుండవలెను. విద్యార్హతలు : సైనల్ డిగ్రీ పరీక్షకు మూడు యేండ్లముందు సాధారణంగా చదువుచుండవలెను.

అభ్యర్థి ఎన్ సి సి లో వుంటూ, వైద్య పరీక్ష రీత్యా తగిన ఆరోగ్యము కలిగి, అవివాహితుడుగా నుండవలెను. కావలసిన పూర్తి వివరములకు, దరఖాస్తులకు మీ సమీపమందలి ఎన్ సి సి యూనిట్‌కు లేక సర్కిల్ హెడ్ క్వార్టర్సుకు వ్రాయండి

DA 60/517

సాంస్కృతికి సంబంధాలు

రాష్ట్రపతి ఉద్బోధ

న్యూఢిల్లీ, నవంబర్ 11: త్రిఘటిత పరిణామం చెందుతున్న ప్రపంచంలో ఒకరి నొకరు అవగాహన చేసుకోవటం అత్యంత వాంఛనీయమనీ, ఇలాంటి అవగాహన సాంస్కృతిక సంబంధాలద్వారా సుసాధ్యమౌతుందనీ, సంస్కృతి హృదయ సామ్రాజ్యానికి సంబంధించిందికావటమే ఇందుకు కారణమనీ రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ అన్నారు.

భారత సాంస్కృతిక సంబంధాల సంఘం ప్రధాన కార్యాలయం 'ఆజాద్ భవన్'కు ప్రారంభోత్సవం చేస్తూ శ్రీ ప్రసాద్ ఇంకా ఇలా అన్నారు.

"ప్రపంచ ప్రజలలో సౌభ్రాతృత్వాన్ని పెంపొందించటానికి సాంస్కృతిక సంస్థలు నిర్వహిస్తున్న పాత్ర ప్రశంసనీయమైంది. అయితే ఈ విధానం చాలా నెమ్మది అయినది కావొచ్చు. కొన్నిసార్లు అగోచరంగానూ ఉండవచ్చు. అయితే ఈ విధానం మూలంగా సాధించిన విజయాలు శాశ్వతమైనవి."

ఈ ఉత్సవసందర్భంగా ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ స్వర్గీయ మౌలానా అజాద్ నిలువెత్తు చిత్రాన్ని ఆవిష్కరించారు.

శ్రీ నెహ్రూ శ్రీప్రసాద్‌లు స్వర్గీయ మౌలానా అజాద్ సేవలను ప్రస్తుతించారు. ఆయన శ్రీ అజాద్ విశాల దృక్పథానికీ, మేధస్సుకు విషయ పరిజ్ఞానానికీ జోహారులర్పించారు.

ఉత్సవ కార్యక్రమానికి వచ్చిన అతిథులకు కేంద్ర సాంస్కృతిక వ్యవహారాల మంత్రి శ్రీ హుమయూన్ కబీర్ స్వాగతం చెప్పారు.

ఈ సందర్భంగా ప్రధాన మంత్రి జాతీయనిధికి ఒక చిన్న మొత్తం 'చెక్' రూపేణా బహూకరించ బడింది.

ఆజాద్ భవన్‌లో రెండు ప్రదర్శన శాలలూ, ఒక గ్రంథాలయమూ, పత్రికాలయమూ, పరిశోధనా సదుపాయాలూ ఉంటాయి.



జపాన్‌నుంచి వచ్చిన ఉక్కువ్యాపార ప్రతినిధివర్గం కేంద్రమంత్రి శ్రీ కే. డి. మాలవీయాను కలుసుకున్నప్పటి చిత్రం.

వైగై వరదలలో వెయ్యి ఇళ్లు మునుగు

40 ఏళ్లుగా కనీవినీ ఎరుగని వెల్లువ

మధుర, నవంబర్ 12: గత శనివారం నుండి వైగానది పొంగటం ప్రారంభించి నేడు మహోగ్రత రూపాన్ని ధరించి మధుర పట్నంలో నదికి ఇరుప్రక్కలా ఉన్న సహజాధిక కుటీరాలు నీటిలో మునిగిపోయాయి. నలభై సంవత్సరాలలోపున ఈ నదిఎప్పుడూ ఇంతగా పొంగలేదు.

నేటిసాయంకాలం నదీమట్టం ఒక్కసారిగా పెరుగటంలో నది ప్రక్కన ఉన్న కోడుమీది ఒక ఎడ్లబండి కొట్టుకుపోయింది. బండిలోని ఒక వ్యక్తినది దిగువభాగంలో రక్షింపబడినట్లూ, ఎడ్లు ఈదుతూగటు చేరినటూ పోలీసులు వెల్లడించారు. వరదలలో నలుగురు కొట్టుకుపోయారన్న ప్రత్యక్ష సాక్షుల కథనాన్ని పోలీసులు బలపరచటంలేదు.

మధురరద్దు రైలుపట్టాలు మునిగిపోయిన కారణంగా మధుర మన్మధుర రైలుమార్గంలో రాకపోకల నిలిపివేయటం జరిగిందని రైల్వే అధికారులు ప్రకటించారు.

నేటి సాయంత్రం మధుర నుండి బయలుదేరవలసిన ప్యాసింజర్ బండి ఇంతవరకూ బయలుదేరలేదు.

మద్రాసు ఎక్స్‌ప్రెస్ బండ్లు ఇక్కడి నుండి సకాలంలో బయలుదేరాయి కాని మద్రాసునుండి వచ్చే బళ్ళు ఏవీ నేడు రాలేదు. పాలని పర్వతపాదం వద్దఉన్న ప్రాంతాలలో గతరాత్రి 12 గంటలనుండి నేటిఉదయం 7 గంటల వరకు 7.67 అంగుళాల వర్షం కురిసింది.

గత మూడురోజులుగా పాల్ నీపర్వతాలలో చాలా జోరుగా వానలు కురుస్తున్నాయి. ఈ వానలవల్ల ఈ పర్వతానులులలోని కాఫీతోటలకు ప్రమాదం జరిగినవార్త లందలేదు.

మధురపట్నంలో వరదబాధితులుపది వేలకుపైగా ఉన్నారు. పౌర సహాయ సంఘంవారు వీరికి భోజన సదుపాయాలు కలిగిస్తున్నారు.

250 లక్షల విలువగల వజ్రాలు వేలం

కలకత్తా, నవంబర్ 11 : దాదాపు 25 లక్షల రూపాయలు విలువ కలిగిన వజ్ర వైడూర్యాది అపురూప రత్నాలను కలకత్తా కస్టమ్సుశాఖవారు నవంబరు 15 న ఆదివారాతి రోజులలోను బహిరంగ వేలంలో విక్రయిస్తారు.

ఈ రత్నాలను కస్టమ్సు శాఖవారు ఇతర దేశాలనుండి విమానంద్వారా గానీ నౌకలద్వారా గానీ కలకత్తా చేరిన వివిధ ప్రయాణికులను సోదాచేసి గ్రహించారు. ఈ ప్రయాణికులలో ఒక అత్యున్నత పోలీసు శాఖాధికారి నుండి కూడా కస్టమ్సుశాఖ కొన్ని రత్నాలను సేకరించింది.

సంవత్సరాల తరబడిగా జరిపిన సోదాల ఫలితంగా ఈమణులు కస్టమ్సు శాఖలో పెరిగిపోయాయి.

కరాచీ, నవంబరు 11 : భారత పాకిస్తాన్ ఆర్థిక, ద్రవ్య విషయిక చిక్కుల పరిష్కారం కోసం శ్రీ మొరార్జీ దేశాయితో చర్చలకై ఈనెల 23 న ఢిల్లీ వెళతామని పాక్ ఆర్థిక మంత్రి శ్రీ షోయెబ్ నేడు చెప్పారు.

ఢిల్లీలో శ్రీ రంగా షష్టిపూర్తి ఉత్సవం

న్యూఢిల్లీ, నవంబర్ 12 : స్వతంత్ర పార్టీ అధ్యక్షుడు శ్రీ యన్. జి. రంగాను ఆయన 60 వ జన్మదినోత్సవ సందర్భంగా స్నేహితులు నేడిక్కడ అభినందించారు.

శ్రీ మున్షీ, ఆచార్య మఖర్జీ శ్రీ రంగాను అభినందించారు. అభినందనలకు సమాధానమిస్తూ "నిస్వార్థియోధునిగా మహాత్మాగాంధి శిష్యునిగా వుంటూ ఉండటము నాకు చాల సంతోషము" అని శ్రీ రంగా అన్నారు.

ఉపరాష్ట్రపతి కేంద్ర మంత్రి శ్రీ పాటిల్ గవర్నర్ శ్రీ గాడిగిల్ శుభ సందేశాల పంపారు.

ఆదోని పారిశ్రామిక నగర్

ఆదోని, నవంబరు 12 : ఆదోనిలో ప్రభుత్వ సహాయంతో ప్రయివేటు పారిశ్రామిక నగర్ నిర్మాణానికి అర్జీలు పెట్టుకున్న వారి సమావేశం పరిశ్రమల శాఖ అసిస్టెంటు డైరెక్టరు(కర్నూలు) అధ్యక్షతనుం జరిగింది. శ్రీ టి. వి. వసంతరావు అధ్యక్షుడుగా శ్రీ పి. రామాంజనేయులు కార్యదర్శిగా శ్రీ హిందూమల్ మా కోశాధిపతిగా పారిశ్రామికుల సంఘాన్ని ఏర్పాటు చేసుకున్నారు. కర్నూలుజిల్లా కలక్టరు శ్రీ జి. నారాయణశెట్టి ఈ సంఘానికి ప్రారంభోత్సవంచేశారు. శ్రీ టి. తిమ్మయ్యశెట్టి (ఎం. ఎల్. ఏ.) కూడా ఈ సమావేశంలో ప్రసంగించారు.

ఆదోని కమ్మరం, వడ్రంగి సహకార సంఘయాజమాన్యాన ఏర్పడిన లఘు పరిశ్రమ ప్రదర్శనాన్ని కర్నూలుజిల్లా కలక్టరు శ్రీ జి. నారాయణశెట్టి మూశారు. అధ్యక్షులు శ్రీ రజ్జబ్ సయ్యద్. జి. రోజ్ ఆయనకు స్వాగతం చెప్పారు. శ్రీ ఎం. అబ్బాస్ అలీ అభివందనాలు తెలియజేశారు. (స్వ. వి.)

చెన్నపురి ఆంధ్రమహాసభ

మదరాసు, నవంబరు 11 : ఈనెల 6 వ తేదీన చెన్నపురి ఆంధ్రమహాసభ సర్వసభ్యులు శ్రీ ఇ. దామోదరం నాయుడు అధ్యక్షతన సమావేశమై 1960-61 సంవత్సరానికి ఈ క్రింది మరికొందరిని కార్యనిర్వాహకులుగా ఎన్నుకున్నారు.

లలితకళలు : శ్రీ డి. గోపాలాచార్యులు; సాహిత్య విభాగము (శ్రీ జి. ఎస్. శంకరం; కార్యవర్గ సభ్యులు : శ్రీయుతులు టి. వాసుదేవస్వామి, పి. సుబ్బారావు, వై. వి. ఎస్. నాయుడు, సి. బంగారుబాబు, యమ్. డి. బాలకృష్ణ, జి. లక్ష్మీనారాయణ.

ఏలూరు మునిసిపల్ ఉపఎన్నిక

ఏలూరు, నవంబరు 11 : స్వర్గీయ దామరాజు వెంకట్రావు మరణంవల్ల 5 వ వార్డునుండి పురపాలకసంఘ సభ్యత్వ స్థానంలో ఏర్పడినఖాళీకి నిన్న జరిగిన ఉపఎన్నికలో ప్రస్తుతం అధికారంలో వున్న పార్టీ అభ్యర్థి శ్రీ తూతా లక్ష్మీ సూర్యనారాయణ 712 వోట్లతో గెలుపొందారు. వీరిప్రత్యర్థి శ్రీ పోతుకూచి రామజోగేశ్వరరావుకు 428 వోట్లు వచ్చాయి. వీరిని పురపాలకసంఘంలోని స్వతంత్ర, కమ్యూనిస్టు సభ్యులు బలపర్చారు. (స్వ. వి.)

జర్మను చలన చిత్రోత్సవం

మద్రాసు, నవంబర్ 13 : నవంబర్ 17 వ తేదీనుంచి 22వ తేదీ వరకు మద్రాసు సాహినీస్ థియేటరులో జర్మన్ చలనచిత్రోత్సవం జరుగుతుంది. గవర్నర్ శ్రీ మెథి 17 వ తేదీ రాత్రి ఈ వుత్సవానికి ప్రారంభోత్సవం జరుపుతారు. "ది రాయల్ గేమ్", "కానారిస్", "ఎల్ హకీమ్", "డికాప్టెన్ క్రుమ్ కొయెపెనిక్", "డ్రీమింగ్ లిప్స్", "దికాబ్లర్ అండ్ ది లిటిల్ ఫోక్" అనేచిత్రాలు ఆవారంలో ప్రదర్శించబడుతవి. వాటికి ఆంగ్లీషు సబ్ టైటిల్సు వుంటవి. పశ్చిమ జర్మనీ నుంచి ఒక భీలిం ప్రతినిధి వర్గం కూడా ఉత్సవ సందర్భంలో మద్రాసు వస్తున్నది.

బాలల చలన చిత్రోత్సవం

భారతప్రధాని నెహ్రూ జన్మదినోత్సవం సందర్భంగా భారతి శిశుసంక్షేమ సమితి మద్రాసులో బాలల చలన చిత్రోత్సవం జరుపుతున్నది. బుధవారం రాత్రి మద్రాసు మౌంట్ రోడ్డులోని బాలల థియేటర్ లో ఈ వుత్సవానికి కేంద్రవాణాశాఖ మంత్రి డాక్టర్ సుబ్బరాయన్ ప్రారంభోత్సవం జరివారు శ్రీమతి అమ్ముస్వామినాథన్ అధ్యక్షత వహించారు. పిల్లల చిత్రాలు పిల్లలకు భారతచరిత్ర, సంస్కృతి తెల్పేవిగా వుండాలని డాక్టర్ సుబ్బరాయన్ తన ప్రసంగంలో పేర్కొన్నారు. 26 వ తేదీవరకు రోజూ ఉదయం పదిగంటలకు బాలలచిత్రాలు ప్రదర్శించబడుతవి.

కుమారి లలిత నృత్య ప్రదర్శనం

కలకత్తా, నవంబర్ 10: దక్షిణభారత బాల నాట్యతారా లలిత అక్టోబరు 30 వ తేదీన ఇక్కడి భారతి సినిమాలో తొలిసారి కథక్ నృత్యప్రదర్శనం చేసింది. ఆరుసెలలు మాత్రమే ఈ నాట్యరీతిలో శిక్షణపొందినా ఆ సుపాసులన్నీ గ్రహించి సదస్యులను మెప్పించింది. పన్నెండేళ్లు ఈ చిన్నారి శ్రీ నృత్యిరాజ్ హరిలాల్ వద్ద కథక్ అభ్యసించింది. భరతనాట్యంలో కూడా శిక్షణపొంది మూడేళ్ళనుంచి నృత్య ప్రదర్శన లిస్తున్నది.

ఎగ్జిబిటర్ల సమావేశం

విజయవాడ, నవంబరు 12. ఇక్కడి శ్రీ లక్ష్మీ టాకీసుకు చెందిన శ్రీ ఎమ్. జగన్నాథం వు, సర్వాపురంలోని వైజయంతి థియేటర్ కు చెందిన శ్రీ కె. కేశవరావు సంయుక్తంగా ఒక ప్రకటనచేస్తూ ఆంధ్రలోని సినిమా థియేటర్ యజమానులనుంచి ఎక్సైజు సుంకంలో వాటా బలవంతంగా తీసుకొనడం ప్రతిఘటించడానికి, ఎగ్జిబిటర్ల సమస్యల పరిష్కారమార్గాలను చర్చించి ఐక్యతా పెంపొందించడానికి ఆంధ్రప్రదేశ్ లోని ఫిలిం ఎగ్జిబిటర్ల సమావేశం జరుపవలెనని కోరారు.

మద్రాసులో నాటకశాల

సహాయార్థం తెలుగు నాటక ప్రదర్శనం

మద్రాసు, నవంబర్ 13 : పేద్యలకు వివాహాలకొరకు కల్పించి సమాజంలో గౌరవ ప్రదమైనస్థానం లభింప చేయాలనే ఆదర్శాన్ని అందజేస్తూ శ్రీ కొడాలి గోపాలరావు వ్రాసిన "చేసిన పాపం కాశీకివెళ్లినా అనే సాంఘిక నాటకాన్ని నిన్న సాయంత్రం టి. నగర్ నవ్యకళా నికేతన్ వారు ప్రదర్శించారు. మద్రాసు సోషల్ అండ్ కల్చరల్ క్లబ్ (త్యాగరాయనగర్) నాటకరంగ భవన నిధి సహాయార్థం ఈప్రదర్శనం శ్రీకృష్ణ గానసభ హాలులో ఏర్పాటైంది. శ్రీయుతులు శోభన్‌బాబు, జి. ఎస్. ఆర్. కృష్ణమూర్తి, వి.ఆర్. భూపాల్ కె. సుబ్రహ్మణ్యచౌదరి, ఎం. కొండలరావు, ప్రసాద్, జనార్దనరావు, కె.వి. అర్జునరావు, కుమారి ప్రమీలారాణి, కుమారి లక్ష్మి నటించారు శ్రీమతి పద్మప్రియ, శ్రీయుతులు బి. శంకరరావు, జయదేవ్ నేపథ్యంలో పాటలు పాడారు.

లక్ష్మి ప్రాతధారి కుమారిలక్ష్మి నటన ఉత్తమంగా ఉన్నది. ప్రదర్శనం మొత్తంమీద రక్తికట్టింది. సుప్రసిద్ధ చలనచిత్ర దర్శకుడు శ్రీ బి. ఎన్. రెడ్డి నటులు శ్రీయుతులు జగ్గయ్య, ఎం. లింగమూర్తి, శివరావు పలువురు ఇతర ప్రముఖులు నాటకానికివచ్చి యువకళాకారులను ప్రోత్సహించారు.

దీర్ సంస్థానం కొత్త నవాబ్

జనానా, కుక్కల సమస్య పరిష్కారం

రావల్పిండి, నవంబర్ 9 : ఆఫ్ఘనిస్తాన్ సరిహద్దులోని మల బండ్ కొండప్రాంతాన దీర్ సంస్థానమునకు నేడు మహమ్మద్ షా ఖుస్రోను నవాబుగా ప్రతిష్ఠించారు. గత మాసము పదవీ భ్రష్టునిచేసి అరెసుఅయిన తన తండ్రి షాజహాన్ ఖాన్ స్థానే ఈయన నవాబ్ అయ్యాడు. తండ్రి సంపాదించిన 500 కుక్కలు, జనానాలోని 200మందిఉంపుడుకత్తెలునూ తన పాలకునికిసమస్యలైనాయి. కాని వీరిలో చాలమంది వారి వారి తల్లిదండ్రులవద్దకు చేరారు. కుక్కలను మిత్రులకు బహూకరించి వేశాడు.

మౌలాలీలో కుష్టు రోగుల కేంద్రం

సగం ఖర్చు భరించటానికి కార్పొరేషన్ అంగీకారం

('ఆంధ్రపత్రిక ప్రతినిధి')

హైదరాబాద్, నవంబర్ 10: మౌలాలీలో కుష్ఠురోగుల నిమిత్తము నిర్వహించే పునరావాస కేంద్రము క్రింద అయ్యే ఖర్చులో సగము భరించటానికి అమోదిస్తూ కార్పొరేషన్ తీర్మానించింది.

ఈ తీర్మానమును ప్రతిపాదించిన స్థాయి సంఘము కేంద్రమును కార్పొరేషన్, ప్రభుత్వము నియమించే సభ్యులతో కూడిన సంఘానికి ఒప్పగించాలని సిఫార్సు చేశారు.

శంకర్స్ వీక్లీ బాలల పోటీలు

ప్రధాని నెహ్రూచే బహుమతీ ప్రదానం

న్యూఢిల్లీ, నవంబరు 7: "పిల్లల ఉత్సవాలు సరదాగా, ఆనందంగా వుంటాయి. అందులోనూ, అనేక చిక్కులు, బాధలతో సతమతమౌతున్న నేటి ప్రపంచంలో ఇటువంటి ఉత్సవాలు మరింత అవసరాన్నిస్తాయి" అని ప్రధాని శ్రీ నెహ్రూ నేడు శంకర్స్ వీక్లీ సంస్థ 1959 సంవత్సరానికి నిర్వహించిన అంతర్జాతీయ బాలల పోటీలో గెలిచిన వారికి బహుమతులు పంచుతూ అన్నారు.

సభకు గోపాలకృష్ణన్ అనే 11 ఏండ్ల విద్యార్థి అధ్యక్షతవహించాడు. శ్రీ గాడ్గిల్, శ్రీ కేస్కర్ ప్రభృతులు పాల్గొన్నారు. చిత్రాలకు 844 బహుమతులు, సాహిత్య పోటీలకు 52 బహుమతులు ఇవ్వబడినవి. విదేశాల బాలలకు బహుమతులు వారి రాయబార కార్యాలయాల ప్రతినిధులు స్వీకరించారు.

శ్రీ నెహ్రూ ప్రసంగిస్తూ శంకర్స్ వీక్లీ వారు ఒక భారతదేశ బాలలకేగాక విదేశాల బాలలకు కూడా ఈ పోటీలో పాల్గొనే అవకాశం కల్పించినందుకు హర్షం వెలిబుచ్చారు. సభాధ్యక్షుడయిన బాలుని ముందు శ్రీ నెహ్రూ వొంగి హస్తధ్వనాలమధ్య ఆ బాలుని మెడలో పూలదండ వేశారు. శ్రీ నెహ్రూ తమ ప్రసంగంలో ఇట్టి పోటీలు బాలలలో సృజనాత్మక శక్తిని ప్రోత్సహించగలవన్నారు. అనేకమంది పిల్లలకు బహుమతులిస్తూ వచ్చినా, ఈ పోటీ నిర్వహించే శంకర్ కు ఒక్క బహుమతీ ఎవరూ ఇవ్వకపోవటం వింతగా వుందన్నారు.

68 దేశాలనుంచి 65 వేలకు పైగా ఎంట్రీలు చేరాయి.

చిత్రప్రదర్శనలో రాష్ట్రపతి స్వర్ణపతకం 18 ఏండ్ల బొంబాయి విద్యార్థి ప్రపుల్ అమిచంద్ జవేరికి లభించింది.

తేయాకు, కాఫీ, రబ్బరు పరిశ్రమలు

వేరువేరుగా వేతనసంఘాలు

పారిశ్రామికసంఘ సూచన

కలకత్తా, నవంబరు 9: తేయాకు, రబ్బరు, కాఫీ, పరిశ్రమలకు వేరువేరుగా వేతన నిర్ణాయక సంఘాలు వుండాలని, తోటలకు సంబంధించిన పారిశ్రామిక సంఘం నేడు ఏకగ్రీవంగా నిర్ణయించింది. యాజమానుల ప్రతినిధి ఒకరు, పనివారప్రతినిధి ఒకరు వుండాలని సూచించింది. కేంద్రకార్మిక ఉపమంత్రి శ్రీ అబిద్ అలీ అధ్యక్షత వహించారు.

శ్రీ అబిద్ అలీ ప్రసంగిస్తూ వేతనసంఘాల నియామక విధానానికి ప్రభుత్వం కట్టుబడి వున్నదని, పంచదార, సిమెంటు, వస్త్ర పరిశ్రమలకు నియమించిన సంఘాల పనితీరు చూశాక ఉత్సాహం కలిగినందున, తోటలకు కూడా వీటిని నియమించాలన్న భావం ప్రభుత్వానికి కలిగిందనీ చెప్పారు. మూడింటికి ఒకే వేతనసంఘం వుంటే మంచిదని ప్రభుత్వాభిప్రాయమనీ, అయితే దీనిపై ఈ సంఘం సలహాకోసం వేచివున్నదనీ అన్నారు.

అలిఘర్‌లో ఆజాద్ గ్రంథాలయం

అలిఘర్, నవం 8: ప్రధాన మంత్రి నెహ్రూ డిసెంబరు 8 వ తేదీన 12 లక్షల ఖర్చుతో అలిఘర్ విశ్వవిద్యాలయం నిర్మించిన ఆజాద్ గ్రంథాలయమునకు ప్రారంభోత్సవం జరుపుతారు. అదేరోజున తికారాం బాలికల కళాశాలలో కమలా నెహ్రూ హాస్టలుకుకూడా ప్రారంభోత్సవం జరుపుతారు.

మొగల్తూరు-పేరుపాలెంరోడ్డు

మొగల్తూరునుండి పేరుపాలెంవరకు 4 మైళ్ళ రోడ్డు నిర్మాణానికి గాను రహదార్లు శాఖవారు లక్షా 95 వేలు మంజూరు చేశారు. ఈ రోడ్డు నిర్మాణానికిగాను లక్షా 21 వేల రూపాయలు మత్స్య పారిశ్రామిక శాఖ ఈ సంవత్సరం కేటాయించింది. దీని నిర్మాణము లేకపోవుటవల్ల పేరుపాలెం పరిసర ప్రాంతాల మత్స్య పరిశ్రమ వెనుకపడి వుంది. ఈ పరిశ్రమాభివృద్ధికి గోస్టు నిర్మాణం వెంటనే జరుపవలసి వచ్చింది. టెండర్లు కూడ పిలువబడాయి. మొగల్తూరు, పేరుపాలెం మధ్యగల ఉప్పుటేరు పైన 2 వంతెనలు నిర్మించుటగురించి కూడ ఆలోచనలో ఉన్నదని చీఫ్ ఇంజనీర్ శ్రీ దురాని తెలియజేశారు. (స్వ. వి.)

రాష్ట్రంలో సహకార సప్తాహోత్సవాలు

స్థానిక కేంద్ర సహకార బ్యాంకి ఆధ్వర్యాన సహకార సప్తాహ ఉత్సవాలు ఇక్కడ జరిగాయి. ఈ నెల 5 వ తేదీ ఉదయం బ్యాంకు భవనం పైన బ్యాంకు ఉపాధ్యక్షులు శ్రీ మాగంటి రాఘవేంద్రరావు సహకార పతాకాన్ని ఆవిష్కరించారు. శ్రీ ఎం. నారాయణరావు సహకార గీతాలు పాడారు. శ్రీ ఎన్. భరతరాజు సప్తాహ ప్రాముఖ్యతను గురించి ఉపన్యసించారు.

పాయంకోలం బ్యాంకు రజతోత్సవ మందిరంలో జిల్లా మార్కెటింగ్ ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ వీరమాచనేని వెంకటవారాయణ అధ్యక్షతను బహిరంగ సభ జరిగింది. మోనాలి వియ్యన్నపంతులు, మొటపర్తి సీతారామాంజనేయ చౌదరి, వి. రామనరసింహమూర్తి, ఉపన్యసించారు. మహమ్మద్ ఖాసిమ్ (సహకార సంఘాల డిప్యూటీ రిజిస్ట్రారు) పి. సూర్యనారాయణ (మార్కెటింగ్ ఫెడరేషన్ మేనేజరు) జి. భావన్నారాయణ, సభకు హాజరయ్యారు. శ్రీ భోగరాజు బుచ్చిరామయ్య వందన సమర్పణతో సభ ముగిసింది.

రెండవరోజున ఉత్పత్తిదార్ల సభ జరిగింది. ఎం. సీతారామాంజనేయచౌదరి అధ్యక్షతవహించారు. శ్రీ జి. భావన్నారాయణ (సాంద్రకృషిపథకం తాలూకు సహకారశాఖ డిప్యూటీ రిజిస్ట్రారు) ఉపన్యసించారు. శ్రీ మంత్రి ప్రగడ సుబ్బారావు వందనాలు సమర్పించారు. (స్వ. వి.)

బాపట్లలో సభ

బాపట్ల సహకార అర్బన్‌బ్యాంకి భవనంలో దాని అధ్యక్షులు శ్రీ ఎస్. నాగభూషణరావు సహకార పతాకావిష్కరణ చేశారు. శ్రీ టి. శ్రీరామమూర్తి గీతం పాడారు. జిల్లా సహకార కేంద్రబ్యాంకి డైరెక్టరు శ్రీ ఎల్. బి. మనోహరరావు ప్రారంభసభకు అధ్యక్షతవహించారు. వ్యవసాయ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ వి. రామారావు ప్రారంభోత్సవంచేశారు. శ్రీమతి బి. వరలక్ష్మి సహకార ప్రతిజ్ఞాపత్రం చదివారు. (స్వ. వి.)

కాకినాడ

సహకార వారోత్సవం, అర్బన్ బ్యాంకు, అగ్రికల్చరల్ కో ఆపరేటివ్ మార్కెటింగు సొసైటీ, చేనేత సహకార సంఘాల సంయుక్త ఆధ్వర్యాన జరిగింది. సభకు శ్రీ ఆర్. రామలింగం అధ్యక్షత వహించారు. సహకార సంఘాల రిజిస్ట్రారు శ్రీ పుణ్యకోటి, స్వాగతం చెప్పారు. శ్రీయుతులు మహకవికాశ్రీ, శ్రీ హాజీరుద్దీన్ ప్రసంగించారు. (స్వ. వి.)

కేరళ సర్వోదయ సమ్మేళనము

శ్రీ కేశవరావ్‌దేవ్ అభిభాషణ

ఎర్నాకులం, నవంబర్ 11: నేటి ప్రపంచంలో మానవుడు ఎదుర్కొంటున్న ఆర్థిక సాంఘిక రాజకీయ సమస్యల పరిష్కారానికి సర్వోదయమొక్కటే సూత్రము. ఏలనన దాని ఆశయము సర్వజనశ్రేయస్సు. అని అఖిల భారత సర్వోదయ నాయకుడు శ్రీ శంకరరావుదేవ్ నేడిక్కడ చెప్పారు.

స్వరోదయము ప్రజల నైతికాంతపై ఆధారపడి వున్నది. ప్రేమ, శాంతి, ఋజుత్వముద్వారా అది ఆశయసిద్ధిని కోరింది.

అఖిల కేరళ సర్వోదయ సమ్మేళనానికి ప్రారంభోత్సవం చేస్తూ "సర్వోదయ కార్యక్రమాలు ప్రజలను సర్వోదయ పంథాకు త్రిప్పా"లని శ్రీ శంకరరావుదేవ్ కోరారు.

శ్రీ కె. కేలప్పన్ అధ్యక్షత వహించారు.

అమెరికాలో ఘనా ప్రతినిధికి అవమానం

పోలింగ్ స్టేషన్‌నుంచి గెంటివేత: విదేశాంగశాఖకు నిరసన

వాషింగ్టన్, నవంబరు 11 : జార్జియా రాష్ట్రంలోని అట్లాంటాలోని పోలింగ్ బూత్ వద్ద తమ కార్యాలయ సిబ్బందికి చెందిన ఒకరిని గెంటివేసినందుకు ఘనా రాయబారి కార్యాలయంవారు నేడు వ్రాతమూలకంగా అమెరికా విదేశాంగశాఖకు తమ నిరసన తెలియజేశారు.

అమెరికా అధ్యక్షుని ఎన్నికల పద్ధతిని పరిశీలించడానికిగాను ఐసెన్‌హోవరు పంపిన ఆహ్వానాన్ని వాషింగన్‌లోని ఘనా రాయబారి కార్యాలయం రెండవ కార్యదర్శి హెచ్. వి. హెచ్. సేకీ అమోదించారు. సేకీ నిన్న అట్లాంటానుంచి తిరిగివచ్చారు. తెల్లవారి జిల్లాలోని పోలింగ్ స్టేషన్‌లో తనను బయటికి నెట్టివేశారని, దీనిని గురించి అక్కడివున్న ఇద్దరు డిప్యూటీ షెరీఫులు ఎలాంటిచర్య తీసుకొనడానికి నిరాకరించారని ఆయన తెలియజేశారు.

పార్టీలో కెనెడీకి వచ్చే ప్రతిఘటన

దక్షిణాది డెమొక్రాటు ధోరణి

న్యూయార్క

తృతీయ ప్రణాళికలో హరిజన, గిరిజన సంక్షేమం

రు 6 కోట్లు ఖర్చు: మంత్రి వెల్లడి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, నవంబరు 12 తృతీయ పంచవర్ష ప్రణాళిక కాలంలో హరిజనులు, గిరిజనులు, వెనుకబడిన తెగవారుల సంక్షేమమునకు 6 కోట్ల రూపాయలు ఖర్చు చేయనున్నట్లు సాంఘిక సంక్షేమ మంత్రి శ్రీమతి యశోదా దేవి నేడు చెప్పారు.

పథకములను విద్య, ఆర్థిక అభివృద్ధి, ఆరోగ్యము అనే మూడు పద్దులక్రింద విభజించారనీ, బడ్జెటు మొత్తములో 8% ఈ తెగవారుల సంక్షేమంక్రింద ఖర్చు చేయవలసిందిగా శాఖాధిపతులకు సూచించినట్లు మంత్రి తెలియజేశారు.

"విద్యకు రు. 8 కోట్ల 4 లక్షల 61 వేలు (ఆంధ్రకు 2 కోట్ల 8 లక్షల 54 వేలు, తెలంగాణాకు మిగతా మొత్తము) కేటాయించారు. అదేవిధంగా రైతుకోలపై ఖర్చుకూడా ఇందులో ఇమిడి వుంది. చెంచులు మిశ్రమ తెగ వ్యవసాయం, సహకారము, రహదార్లు, కుటీర పరిశ్రమల పథకాలను తయారుచేశారు. గిరిజన ఆర్థికాభివృద్ధి సంస్థకు రు 15 లక్షలు ఏర్పాటుచేశారు. ఇవే గాక తృతీయ ప్రణాళికలో రు 20 లక్షలు గ్రామీణ నీటిసరఫరాకు రు 11 లక్షల 67 వేలు ప్రజారోగ్యమునకు 21 లక్షల 88 వేలు వైద్య సౌకర్యాలకు గిరిజనుల నిమిత్తము ఏర్పాటుచేశారు. ఎరుకులకు మృగావతి నిమిత్తము రు 10 లక్షలు కేటాయించారు. స్త్రీ జనాభ్యుదయమునకు రు 41 లక్షల 71 వేలు లక్ష్యిస్తుంది. ఇందులో శిశు సంక్షేమం క్రింద రు 14 లక్షలుకూడా చేరివుంది.

తృతీయ ప్రణాళికా కాలంలో 45 వేలమంది హరిజన విద్యార్థులకు ఉపకార వేతనాలు ఇస్తారు. ఇదేగాక 8900 మంది విద్యార్థులకు భోజనమునకు గ్రాంటులిస్తారు. పాఠశాలలు హాస్టళ్లు ఏర్పాటుకు 450 భవనాలను నిర్మిస్తారు 27 వేల మంది వెనుకబడిన తెగవారికు చెందిన విద్యార్థులకు ఉపకార వేతనాలు 4500 మందికి భోజన బిరాళాలు ఇస్తారు" అని సాంఘిక సంక్షేమశాఖ మంత్రి చెప్పారు.

ఉద్యోగులూ ఉద్యోగాలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 11: హైదరాబాద్ 7 వ నంబర్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ డైరక్టరు శ్రీ యం. ఎ. ఖాదర్ ఖాన్ వచ్చే నెల 3 నుండి 29 దినాలు కేవలం మంజూరయింది. ఈయన స్థానే శ్రీ మొహిద్దీన్ అలీఖాన్ పని చేస్తారు.

శ్రీ త్యాగనటరాజన్‌ను హైదరాబాద్ ఉస్మానియా వైద్యకళాశాలలో తాత్కాలికంగా, పరిశోధనాధికారిగా నియమించారు.

శ్రీ యస్. పరమేశ్వరాచారిని శ్రీ బి. పాపారావు పదవీ విరమణ తరువాత నిజామాబాద్ జిల్లా పంచాయతీ అధికారిగా నియమించారు. శ్రీ పాపారావును శ్రీ యం. భీకవల్లీలుగారుడు పదవీ అనంతపురం జిల్లా పంచాయతీ అధికారిగా నియమించారు. శ్రీ నాయుడును అనంతపురం జిల్లాపరిషత్ ఉపకార్యదర్శిగా మార్చారు.

శ్రీ యం. పరమద్దీన్‌ఖాన్‌ను శ్రీ నజరుద్దీన్ అహమ్మద్ స్థానే నిజామాబాద్ పర్కిల్ ఆటవీ శాఖాధికారిగా నియమించారు.

ముఖర్జీకి రాష్ట్రపతి, ప్రధాని ప్రభృతుల శ్రద్ధాంజలి

న్యూఢిల్లీ, నవంబర్ 11: మార్బల్ ముఖర్జీ భౌతిక శరీరాన్ని దర్శించి ఆయన ఆత్మకు శ్రద్ధాంజలి ఘటించటానికి రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్, ప్రధాని నెహ్రూ, శ్రీ గోవిందవల్లభ పంత్ ప్రభృతి ఇతర కేంద్రమంత్రులు నేటి ఉదయం శ్రీ ముఖర్జీ నివాసమైన "ఆకాశ గృహ"నికి వచ్చారు.

ఆకాశ గృహం వారి కోలో ఉంచబడిన మార్బల్ భౌతిక దేహాన్ని సందర్శించినతరువాత రాష్ట్రపతి, ప్రధాని ప్రభృతులు శ్రీ ముఖర్జీ ఆత్మశాంతికై సుప్రీంకోర్టు న్యాయమూర్తి శ్రీ యస్. కె. దాస్ నిర్వహించిన ప్రార్థనలలోపాల్గొన్నారు. రవీంద్రుని ప్రార్థన గేయాలూ, భగవద్గీతా శ్లోకాలు ప్రార్థన సందర్భంలో గానం చేయబడ్డాయి.

కోహిర్ మత సంఘర్షణలు

స్థానిక మజ్లిస్ కార్యదర్శి సంపాదకునిపై కేసు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, నవంబరు 12 కోహిర్ మతసంఘర్షణల సందర్భమున పోలీసు ఇన్‌స్పెక్టరు శ్రీ భాజాఅతాఫ్ హుస్సేన్ నిన్న సికిరిమ జిల్లాలో శ్రీ కె. బి. ఎల్. నరసింహారావుద్దేశించి వివిధ వర్గాల, మతాలమధ్య విద్వేషాన్ని రెచ్చగొట్టునట్లుగా స్థానిక మజ్లిస్ కార్యదర్శి శ్రీ ఖాకీనజిముద్దీన్, స్థానిక 'సదాఖత్' సంపాదకునిపైన కేసు దాఖలు చేశారు.

నేరస్థులకు సమనులు జారీచేయవలసిందిగా ఆదేశించి మాజిస్ట్రేటు కేసు విచారణను నవంబరు 22 వ తేదీకి వాయిదా వేశారు.

సాహిత్య అకాడమీ సభ్యులకోసం

హైదరాబాద్, నవంబర్ 12. ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ సభ్యులుగా మద్రాసు హైకోర్టు న్యాయమూర్తి శ్రీ పి. వి. రాజమన్నార్, అస్సామ్‌కవి శ్రీ శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి, శ్రీ కొటారి వెంకటేశ్వరరావు గారిని 1960-68 సంవత్సరాలకు కోఆప్టు చేసుకున్నట్లుగా అకాడమీ కార్యదర్శి శ్రీ వేపులపల్లి రామానుజరావు నేడు ప్రకటించారు.

మీర్ అలం చెరువు వద్ద జంతు ప్రదర్శన శాల

మరి 24 లక్షల కేటాయింపు

హైదరాబాద్, నవంబర్ 12: హైదరాబాద్‌కు సమీపంలో ఉన్న మీర్ అలం తటాకంవద్ద అధునిక జంతు ప్రదర్శనశాల స్థాపించటానికి ద్వితీయ ప్రణాళికా కాలంలో కేటాయించిన మొత్తంకాక, తృతీయ ప్రణాళికా కాలంలో మరి 24 లక్షల రూపాయలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేటాయించినదని నేడు అధికారికంగా తెలియవచ్చింది

ఈ జంతు ప్రదర్శనశాలకు మొత్తం 44 లక్షల రూపాయలు ఖర్చు అవుతుంది 1959 నుండి ప్రారంభమైన ఈ ప్రదర్శనశాల కార్యక్రమం 1965 లో పూర్తి అవుతుంది ఈ ప్రదర్శనశాల కొరకు ప్రభుత్వం మూడు వందల ఎకరాల భూమిని ఇనిషరికే కేటరించింది.

గుడివాడ పురపాలక సంఘం

గుడివాడ, నవంబరు 7: గుడివాడపురపాలక సంఘ సమావేశం అధ్యక్షులు శ్రీ కోగంటి రాజబాబయ్య అధ్యక్షతనను మొన్న జరిగింది. కౌన్సిలులోని మొత్తం 24 మంది సభ్యులకు రెండువార్డుల ఎన్నికల్లో నేరదని స్థానిక సబ్ ఆర్డినేటుజడ్జీగ్రు చెప్పినందున ఆయావార్డు సభ్యుల సభ్యత్వం రద్దు అయింది. కనక ప్రస్తుత సభ్యత్వ సంఖ్య 22 అంగులో ఒక సభ్యురాలు గ్రామాంతరం వెళ్ళింది. ఒక సభ్యుడు సమావేశానికి అలస్యంగా రావటంతో ఈ సమావేశంలో ఇరు వర్గాల మెజారిటీ వచనదుదుకు నడిచింది. రెండున్నరగంటల సమావేశంలో 18 తీర్మానాలు వోటింగు వచ్చాయి. ఒక్క సభ్యుని మెజారిటీతో తీర్మానాలు జరిగాయి. (స్వ. వి.)

పల్లెల్లో కుక్కలు పట్నాల్లో రేడియోలు

మోత భరించలేకున్నామని భావే

జబల్‌పూర్, నవంబర్ 12: "పల్లెటూరి కుక్కలు అదేపని గా మొరుగుతున్నాయ్. పట్నాలలో రేడియోలు రణగొణధ్వని చేస్తుంటాయ్. నా పర్యటన సందర్భంలో దుర్భరమైన ఈ రెండు యూతెనలూ అనుభవించాను" అని ఆచార్య వినోబాభావే నేడిక్కడ జరిగిన ఒక స్త్రీల సభలో అన్నారు.

రెడియోలలో వినిపించే సినిమాపాటలూ, సంగీతమూ భారతీ సాంస్కృతికాచారాలకు అనుగుణంగా లేవని భావే అన్నారు. మంచి సంగీతం ఈరోజులలో వినరావటంలేదని శ్రీ భావే అభిప్రాయపడ్డారు.

వడ్డియారం స్టేషన్‌వద్ద దారిదోపిడి

హైదరాబాద్, నవంబర్ 12: నవంబర్ ఎనిమిదవ తేదీనాడు వడ్డియారం రైల్వే స్టేషన్‌వద్ద ఎన్. బాలయ్య అనే అతని కుటుంబం దారిదోపిడికి గురి అయింది.

దోపిడి జరిగినప్పుడు బాలయ్య తన కుటుంబంతో సహా దోనగల్ ధర్మవరం నుండి (సిద్దిపేట తాలూకా) వడ్డియారం రైల్వే స్టేషనుకు ఎడ్లబండిలో వస్తూ ఉండగా స్టేషనుపాలెం ఇరువురు దోపిడీదారులు కత్తులతో అటకాయించి చంపుతామని బెదరించి బాలయ్య కుటుంబంవద్ద ఉన్న బంగారు నగలన్నిటినీ దోచుకున్నారు.

ఈ దోపిడి నేరాన్ని పోలీసులు రిజిస్టర్ చేసి ఆచూకీ తీస్తున్నారు.

పాలకొలులో సబ్-ట్రెజరీ

పాలకొల్లు, నవంబరు 12: ప్రస్తుతం పాలకొల్లు వాస్తవ్యులు ఆరు మైళ్ళలో వున్న నరసాపూర్ సబ్-ట్రెజరీ నియోజక వర్గంలో వున్నారు. పాలకొల్లు వాణిజ్య మండలి, పౌరులు, ప్రజలు విజ్ఞప్తిమీద స్టేట్ బ్యాంకుకు అనుబంధంగా ఇక్కడ సబ్-ట్రెజరీ ఏర్పాటుకు ఆంధ్ర ప్రభుత్వం ఉత్తరువులు జారీ చేసింది. స్వ. వి.

"సూరిట్రాన్స్ మిషన్‌లు"

పశ్చిమ జర్మనీలో నిర్మాణం

న్యూఢిల్లీ, నవంబరు 11: డీజెల్ ఇంజనులు పని చేసే పద్ధతిలో గొప్ప మార్పులు తేగల రైల్వే ఇంజన్‌ను జర్మనీ కార్లానా ఉత్పత్తి చేసేందుకు శ్రీ ఎమ్. ఎమ్. సూరి అనే భారతీయుడు అనుమతి యిచ్చారు. ఒక భారతీయుడు జర్మన్ సంస్థకు ఇట్టి లైసెన్సు యివ్వడం భారత చరిత్రలో ఇదే ప్రథమం.

"సూరి ట్రాన్స్‌మిషన్" అని నామకరణం చెయ్యబడిన ఈ కొత్త పద్ధతిని భారత రైల్వేలలో డీజెల్ డివిజన్‌లో పనిచేస్తున్న శ్రీ ఎమ్. ఎమ్. సూరి కనుగొన్నారు. డీజెల్ యూనిట్, గమ్యశక్తిని సరాసరి చక్రాలకు సరఫరా చెయ్యడం ఈ పద్ధతి విశిష్టత. దీనిని ప్రపంచమంతటా మెచ్చుకొన్నారు.

"సూరిట్రాన్స్‌మిషన్" పద్ధతిని డీజెల్ ఇంజన్‌ల నిర్మాణం భారతదేశంలో ప్రభుత్వ రంగంలో ముమ్మరంగా జరగగలదు.

జనతా మోటారు కారు తయారీ

జపానుకు భారత్ ప్రతిపాదన

టోకియో, నవంబరు 11: భారత దేశంలో జనతా మోటారు కారు(చిన్న కారు) తయారీకి ఉమ్మడి కృషి జరగాలనే ప్రతిపాదన ఒకటి భారతి ప్రభుత్వమునుంచి జపాన్ వాణిజ్య శాఖకు చేరిందని దాని ప్రతినిధి ఒకరు చెప్పారు.

భారతి రక్షణ శాఖకు చెందిన రియర్ అడ్మిరల్ డి. శంకర్ లో సహా భారతి ప్రభుత్వం ప్రతినిధులు ముగ్గురు ఈ సందర్భంలోనే గతవారం చివరలో ఇక్కడకు వచ్చారు.

ఈ ప్రతిపాదన ప్రకారం భారత దేశంలో జనతా కార్లు తయారుచేసే ఫాక్టరీ నిర్మాణానికి జపాన్ 250 కోట్ల ఎన్నులు పెట్టబడి పెట్టవలసివుంది. ప్రారంభదశలో విడిభాగాలను జపాను నుంచి దిగుమతిచేసి ఇక్కడ బిగిస్తారు. రెండున్నర సంవత్సరాలలో ఈ విడిభాగాలన్నీ భారతదేశంలోనే తయారు చేయవచ్చునని భావిస్తున్నారు. ఇంగా పాలుకు కొన్ని వేల కార్లు ఉత్పత్తితో ప్రారంభమై చివరకు పాలుకు 20-30 వేల కార్లు తయారు చేయ దలుస్తున్నారు.

న్యూఢిల్లీ, నవం 12: కాన్పూరులో డిసెంబరు 28 నుంచి 31 వరకు జరుగనున్న అఖిల భారతి విద్యాసంస్థల మహాసభకు ఎర్రాగడ్డ విద్యాసంస్థ శ్రీ సి. సుబ్రహ్మణ్యం అధ్యక్షత వహిస్తారు.

పిడతలదండు పల్లెపైర్లు సప్తపదితో శిస్తుమాఫీ

జిల్లాకలెక్టర్ల పద్దనుంచి నివేదికలు అందాక నిర్ణయ స్థానమని మంత్రి ప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 12: ఇరవై మిడతల దండు నాడికి సరిఅయిన తేదీలలో పైర్లకు కలిగిన నష్టంగురించి విపులమైన నివేదికలు పంపమనిందిగా అయా జిల్లాకలెక్టర్లను కోరటమైందనీ, అవి వచ్చినతరువాత ఆయా రైతులకు శిస్తుమాఫీ మొదలైన ఏమైనా చేయటం అవసరమేమో ప్రభుత్వం నిర్ణయిస్తుందనీ ఆహార వ్యవసాయశాఖల మంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి అన్నారు.

ఈమధ్య తాము గంటూరు వెళ్ళినప్పుడు మిడతలదండు వచ్చిన కొన్ని ప్రాంతాలకు వెళ్ళిచూసినట్లుకూడా మంత్రి చెప్పారు.

బీహార్ కాంగ్రెస్ ఎన్నికోద్యోగి

కాసు బ్రహ్మానందరెడ్డి ఏకగ్రీవ ఎన్నిక

పాట్నా, నవంబరు 12: గత సాయంకాలం జరిగిన బీహార్ ప్రదేశ్ కాంగ్రెస్ సమావేశం ఆంధ్రప్రదేశ్ ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డిని తమ ప్రదేశ్ కాంగ్రెస్ రిపోర్టింగ్ ఆఫీసరుగా ఎన్నుకున్నది.

శ్రీ బ్రహ్మానందరెడ్డి పేరును బీహారు ఖాదీబోర్డు అధ్యక్షులు శ్రీ మహేశ్ ప్రసాద్ సిన్హా ప్రతిపాదించగా మాజీ రెవెన్యూ మంత్రి శ్రీ కృష్ణ వల్లభ్ సహాయ బలపరచారు.

ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది.

తృతీయ ప్రణాళిక పరిశీలన

లోకసభచే అయిదు సంఘాలు ఏర్పాటు

న్యూఢిల్లీ, నవంబరు 9. తృతీయ పంచవర్ష ప్రణాళికలోని వివిధ అంశాలను పరిశీలించేనిమిత్తం ఐదు సంఘాలను నియమించినట్లు లోకసభ కార్యాలయంవారు నేడు ప్రకటించారు.

సెప్టెంబరు 6 వ తేదీన లోకసభలో సభాపతి చేసిన ప్రకటన ననుసరించి ఈ సంఘాలు ఏర్పాటు చేయబడినవి. వీటిలో పార్లమెంటు ఉభయ సభల సభ్యులూ సభ్యులుగా వుంటారు.

ఈ యా కమిటీలు పరిశీలించే విషయాలు, వీటి అధ్యక్షులూ. 'ఏ' - విధానం, సాధనసంపత్తి, కేటాయింపులు - అధ్యక్షుడు శ్రీ కె. సంతానం. 'బి'-పరిశ్రమ, విద్యుచ్ఛక్తి, రవాణా, అధ్యక్షుడు శ్రీ జైరాందాస్ దౌలత్ రాం. 'సి' - వ్యవసాయం, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ, అధ్యక్షుడు శ్రీ రామ్‌సుభాగ్ సింగ్. 'డి' - సామాజిక సేవలు అధ్యక్షుడు శ్రీ మహావీరత్యాగి. 'ఇ'-పారిశ్రామిక అంగబలం, శాస్త్రీయ పరిశోధన అధ్యక్షుడు శ్రీ టి. ఎస్. అవినాశిలింగం చెట్టియార్.

నెల్లూరు జిల్లాలో విపరీత వర్షాలు

చాలా గ్రామాలు జలమయం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 12:— గడచిన రెండురోజులూ విపరీతవర్షాలు కురిసినందువల్ల నెల్లూరు జిల్లాలో చాలా గ్రామాలు జలమయమైపోయినట్లు నేడు ఇక్కడికి చేరిన అధికార వర్తమానాలను బట్టి తెలిసింది.

ఈ ఇబ్బందికి గురిఅయినవారిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. రెండు రోజులలో 14 రుక్కుల్లకు పైచిలుకు వర్షం కురిసింది. రెండు పెద్ద చెరువులకూ, చాలా చిన్న చెరువులకూ గండు పడ్డాయట. వరదకట్టలకు ముప్పు రావడం జాగ్రత్తపడుతున్నారు.

గ్రామం ట్రంకురోడ్డు చాలాచోట్ల నీటమునిగిపోయినందున రాకపోకలకు అవరోధం ఏర్పడింది.

శాఖాధిపతుల కార్యాలయాలు లీనంచేసి

సచివాలయాన్ని పెంచితే మరీ ఆలస్యం, అసమర్థత తప్పవు

ఉన్నితన్ సంఘ సిఫార్సులకు వ్యవసాయ శాఖ కార్యదర్శి శ్రీ నాయుడి అసమ్మతి

హైదరాబాద్, నవంబర్ 11. పరిపాలనా సంస్థ సభ్యుడు శ్రీ ఐ. జె. నాయుడు సంఘ నివేదికకు తమఅసమ్మతిని తెలియజేశారు. తమ అసమ్మతి ప్రకటనలో ఆయన ఈక్రింది విషయాలపై తీవ్ర అభ్యంతరం తెలియచేశారని తెలుస్తున్నది.

ప్రభుత్వ విధానాలలో వివిధ శాఖల ప్రతిపాదనలు సమన్వయం చేసి క్రొత్త పరిస్థితిని ఎదుర్కొటానికి కొంగ్రొత్త విధానాలను రూపొందించటం ప్రభుత్వ సచివాలయ కార్యక్రమమని, అందువల్ల శాఖాధిపతుల కార్యాలయాలకు పైఎత్తున వ్యవహరించేందుకు సచివాలయం విధిగా ఉండితీరాలనీ, వివిధ శాఖాధిపతుల కార్యాలయాలను సచివాలయంతో విలీనం చేయకూడదనీ శ్రీ నాయుడు అభిప్రాయపడ్డారు. సచివాలయ కార్యక్రమాలతీరుకు శాఖాధిపతుల సమస్యలుకూడా చాలా వ్యత్యాసం ఉండనీ అందువల్ల ఈ రెంటినీ కలుపకూడదనీ, ఆయా శాఖాధిపతులకు ప్రభుత్వవిధానాన్ని ఇతర శాఖలపై తమ కార్యక్రమ ప్రభావాన్నీ అవగాహన చేసుకునే అవకాశంలేదనీ ఆయన అన్నారు.

సచివాలయ కార్యక్రమాలలోని ఆలస్యానికి కారణం పరిధులు పర్యవేక్షణ లేకపోవటమేనని సచివాలయంలో ఉద్యోగులూ సమస్తాలూ అత్యధిక సంఖ్యలో ఉండటంకూడా జేరొక కారణమనీ సచివాలయంతో వివిధశాఖలనులీనంచేస్తే సచివాలయ ఉద్యోగులసంఖ్య విపరీతంగా పెరిగిపోయి కార్యవిధానం మరింత జటిలమై మరింత జాప్యానికి దారితీయగలదనికూడా శ్రీ నాయుడు అభిప్రాయపడ్డారు. సచివాలయ సిబ్బందిని విస్తృతం చేయటం మంచిది కాదనీ అలా జరిగే పక్షంలో సచివాలయంలోని ఒకశాఖలోనే 90 అధికారులూ 900 మంది సుమస్తాలు ఉండగలరని ఇందువల్ల మరింతజాప్యం జరుగుతుందని ఆయన అభిప్రాయం.

ప్రస్తుత శాఖాధిపతుల కార్యాలయాలకు సచివాలయ కార్యక్రమం అప్పగించి పెట్టినందువల్ల అసమర్థత పెరుగుతుందనీ రెండు కార్యాలయాల కార్యవిధానం లోని వ్యత్యాసమే ఇందుకు కారణమనీ అన్నారు. సచివాలయ కార్యక్రమంలో జాప్యాన్ని తొలగించటం ఈ కార్యాలయం విలీనంవల్ల సాధ్యంకాదనీ జాప్యానికి కారణాలు తెలుసుకొని వాటిని నివారించాలనీ, సంఘ నివేదిక సూచించినట్లు వివిధ స్థాయిలలో అధికారాన్ని అప్పగించి పెడితే జాగును తొలగించవచ్చునీ ఆయన అన్నారు.

ఈ విలీనీ కరణవల్ల సచివాలయం నుండి ప్రస్తుతం ప్రభుత్వానికి లభిస్తున్న అనుభవ పూర్వకమైన సలహాలు అంతరించి శాఖా మన స్తత్వం ప్రాబల్యం వహిస్తుంది. ఇందువల్ల పరిపాలనా సామర్థ్యం కుంటు పడుతుంది.

శాఖాధిపతులకు అదనపు కార్యదర్శి హోదా యివ్వటానికి కూడా శ్రీ నాయుడు వ్యతిరేకించారు. శాఖా మన స్తత్వంగల శాఖాధిపతి సమగ్ర పరిపాలనా వ్యవస్థ శ్రేయస్సును లక్షించజాలదని ఆయన అభిప్రాయపడ్డారు.

వరదల నిరోధ పథకాలకు 3 వ ప్రణాళికలో రు 75 కోట్లు

కేంద్రమంత్రి వెల్లడి 1 కోటిలోపు పనుల మంజూరువిషయంలో రాష్ట్రాలకు అధికారం

న్యూఢిల్లీ, నవంబర్ 12: తృతీయ పంచవర్ష ప్రణాళిక కాలంలో వరద నిరోధక కార్యక్రమాలు రాష్ట్రప్రభుత్వాల పథకాల క్రిందకు రాగలవని కేంద్ర నీటిపారుదల, విద్యుచ్ఛక్తి శాఖామంత్రి శ్రీ హఫీజ్ మహమ్మద్ ఇబ్రహీం నేడిక్కడ వెల్లడించారు.

వరద నిరోధక కేంద్రమండలి దశమ సమావేశాన్ని ఆయన ప్రారంభిస్తూ పదిలక్షల రూపాయలలో వ్యయమయ్యే వరద నిరోధక కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వాలే, కేంద్రంతో సుదీర్ఘ పరిశీలనలు జరుపవలసిన అగత్యం లేకుండా ఇంతవరకు మంజూరు చేస్తున్నదనీ, ఇప్పుడు కోటిరూపాయల వరకు ఈ పరిమితిని పెంచవలెనని తలపెట్టినట్లు వెల్లడించారు.

ఈ కొత్త ఏర్పాటువల్ల రాష్ట్ర ప్రభుత్వాలు తమకుతామై మరికొన్ని కార్యక్రమాలను నిర్వహించ కలుగుతవన్నారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు నియమించిన వరద నిరోధక సంస్థలు ఇకముందు కూడా పనిచేస్తాయనీ అన్న అంశం పై పునఃపరిశీలన జరపవలసి వుంటుందని కూడా ఆయన అన్నారు.

75 కోట్ల కేటాయింపు

వరద నిరోధక కార్యక్రమాలు, ముగుసునీటి పారుదల, నీరు నిల్వ ఉండకుండా నివారించే పనులు వీటికి తృతీయ ప్రణాళికలో తాత్కాలికంగా 75 కోట్ల రూపాయలు ప్రత్యేకించినట్లు శ్రీ ఇబ్రహీం తెలియజేశారు.

ఇండియన్ బ్యాంకు ఆర్థికస్థితి

పటిలంగా వున్నదని డైరెక్టర్ల ప్రకటన

మద్రాసు, నవంబరు 11: ఇండియన్ బ్యాంకు ఆర్థికస్థితి పటిలంగా వున్నదనీ, ఎవరూ ఆందోళన పడవలసిన పని లేదనీ ఆ బ్యాంకు డైరెక్టర్లు నేడొక ప్రకటన చేశారు.

"మద్రాసులో ఈ బ్యాంకునుగురించి అకారణమైన అలజడి కలిగింది. అందువల్ల కొందరు డబ్బు తీసివేసుకొన్నారు. వారు వారు కోరినమొత్తాలు పూర్తిగా వెళ్లిందుబడినాయి. బ్యాంకు ఆర్థిక పరిస్థితి పటిష్టంగా, పదలంగా వున్నదనీ, డిపాజిట్లన్నీ తిరిగివస్తాయనీ మేము నమ్మాలనుకుంటున్నాము" అని బ్యాంకు బలాధిపతి కటారి అన్నారు.

అంగీకరించిన ఎస్ అడ్మిరల్ కటారి పైనికోత్సవందనం స్వీకరించారు. దాదాపు 600 మంది ఉద్యోగులు, నావికులు, జవాన్‌లు ఈవందన విన్యాసాలలో పాల్గొన్నారు. కమాండెర్ శ్రీ పి. ఐ. టెల్లెస్ నాయకత్వం క్రింద యీ విన్యాసం సాగింది.

నావికాబలాధిపతి రాగానే ఆయనకు గుర్రపుస్వారీ నావికాబలాధికారి కమ్మిడోర్ జి. ఎస్. కపూర్ ఆయనకు స్వాగతంఇచ్చారు. అతర్వాత నావికాబల పర్యవేక్షణ కొనసాగింది.

అతర్వాత వైస్ అడ్మిరల్ కటారీ నావికాబలంలో పనిచేస్తున్న పౌరోద్యోగులతో మాట్లాడుతూ సైన్యంలో పనిచేస్తున్న వారికీ, పౌరోద్యోగులకు మధ్య సన్నిహిత సహకారం పెంపొందడం అవసరమని చెప్పారు.

శ్రీమతి ధనంకటారీ నావికోద్యోగుల భార్యల సమావేశానికి హాజరైనారు.

వైస్ అడ్మిరల్ కటారీ మొన్న ఇక్కడికి వచ్చారు. మూడురోజులపాటు వుంటూగు మొన్న విశాఖపట్నంలో కౌన్సిల్ దళాన్ని పర్యవేక్షించారు.

సోమవారంనాడు ఈ కౌన్సిల్ కోగు భారతి నావికాబలాధిపతి గౌరవార్థం పేరేడ్ చేస్తారు.

త్వరితగతిని భారత నౌకాదళం అభివృద్ధి

వైస్ అడ్మిరల్ కటారి వివరణ: త్వరలోనే కొత్త నౌక 'విక్రాంత్' సేకరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

వాల్తేరు, నవంబరు 13: భారత నావికాదళాధిపతి వైస్‌అడ్మిరల్ ఆర్. డి. కటారి నిన్న ఇక్కడ ఐ ఎన్. ఎస్. పర్కార్స్‌వద్ద విశాఖపట్నం నావికాధికారవర్గం సిబ్బందితో మాట్లాడుతూ భారతి నావికాబలం అభివృద్ధిని గురించి ప్రస్తావించారు.

"మన నావికాబలం త్వరితగతిని అభివృద్ధి పొందుతున్నది. ఈ సంవత్సరం నాలుగు నౌకలను కొత్తగా మనం నిర్మించుకోగా అవి బ్రిటన్‌లో నిర్మించబడి, మన నావికాబలంలో చేరినయి. ఇప్పుడు ఐ. ఎస్. ఎస్. "విక్రాంత్" అనే నౌకను బ్రిటన్‌లో నిర్మించబడుతున్నాము. అదిగూడా వచ్చే సెప్టెంబరు నాటికి సిద్ధంఅవుతుంది. అది వచ్చే మనబలంలో చేరినరోజు నిజంగా గొప్పరోజు" అని నావికా బలాధిపతి కటారి అన్నారు.

అంగీకరించిన వైస్ అడ్మిరల్ కటారి పైనికోత్సవందనం స్వీకరించారు. దాదాపు 600 మంది ఉద్యోగులు, నావికులు, జవాన్‌లు ఈవందన విన్యాసాలలో పాల్గొన్నారు. కమాండెర్ శ్రీ పి. ఐ. టెల్లెస్ నాయకత్వం క్రింద యీ విన్యాసం సాగింది.

మద్యనిషేధం జయప్రదం కావటానికి మార్గం

దేశమంతటా అమలు జరపటమేనని శ్రీ శ్రీమన్నారాయణ సూచన

న్యూఢిల్లీ, నవంబరు 12: మద్య నిషేధం దేశ మంతటా అమలు జరిగినప్పుడే విజయవంతం అవుతుందనీ, అక్కడక్కడ మాత్రమే అమలులో వుండటంవల్ల దొంగ రవాణా వగైరా చిక్కులు ఏర్పడుతున్నవనీ ప్లానింగ్ కమీషన్ సభ్యుడు శ్రీ శ్రీమన్నారాయణ అన్నారు.

కేంద్ర మద్య నిషేధ మండలి ప్రథమ సమావేశం నేడిక్కడ దేశీయాంగ వ్యవహారాల సహాయమంత్రి శ్రీ బి. ఎన్. దాతార్ అధ్యక్షతనప్రారంభమయింది.

శ్రీ దాతార్, శ్రీ శ్రీమన్నారాయణ ఇద్దరూ కూడా, మద్య నిషేధాన్ని ఎత్తివేయాలనే ఊహే నిష్ప్రయోజనం చెందినదన్నారు. అసలు సరించవలసిన మార్గం అదికాదనీ, మద్యనిషేధాన్ని కట్టుదిట్టంగా అమలు జరపటమనీ, దొంగసారా కాచేవారికీ, దొంగచాటుగా రవాణా చేసేవారికీ తీవ్ర శిక్షలు విధించాలనీ, వీటితోపాటు మద్యపానం వల్ల కలిగే కష్టనష్టాలను గురించి ప్రచారం విస్తారంగా జరిపించాలనీ వారు సూచించారు.

మూడవ ప్రణాళిక ప్రారంభం అయ్యేనాటికైనా అన్ని రాష్ట్రాలూ, బహిరంగ ప్రదేశాలలో త్రాగుడు నిషేధించాలని శ్రీ మన్నారాయణ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు మద్య నిషేధాన్ని అత్యావశ్యక విషయంగా పరిగణించాలనికూడా ఆయన సూచించారు. కొన్ని రాష్ట్రాలకు అబ్కారీ ద్వారా చాలా ఆదాయం వస్తున్నమాట నిజమే. సూటిగా ఆ ఆదాయం పడిపోతే వాటికి చిక్కులు కలుగుతాయనే భయంకూడా ఆలోచించవలసిందే. ఏమైనప్పటికీ ప్రజలు ఆరోగ్యవంతులై జీవించటానికి, రాజ్యాంగ ఆదేశసిద్ధాంతాలను అనుసరించి, మద్యనిషేధాన్ని సాధ్యమయినంతవరకు అమలు జరిపి తీరవలసివుంది. వరుసగా అమలు జరపటం నిష్ప్రయోజనం. "దొంగసారాకాపు, త్రాగుడు శేరాల గురించి పత్రికలలో గోరంతలు కొండంతలుగా ప్రచురించ బడుతున్నాయి. మద్యప్రజలలో మద్య నిషేధం అమలులోవున్న చోట్లకంటే లేనిచోట్లే దొంగసారా కాపు ఎక్కువగా జరుగుతోంది. కాని ఆ విషయం ప్రచారంలోకి రావటమేలేదు" అని శ్రీ శ్రీమన్నారాయణ అన్నారు.

అఖిలభారత మద్యనిషేధ పరిశీలన సంఘం సిఫార్సుల ప్రకారం ఏర్పాటు చేయబడిన ఈ మండలి సమావేశానికి అన్ని రాష్ట్రాలనుంచీ ప్రతినిధులు హాజరవుతున్నారు.

పాకిస్తాన్‌లో ఎన్నికలు

ఢాక్కా, నవంబరు 8: పాకిస్తాన్‌లో ఎన్నికలు 1961 శీతకాలంలో గాని, 1962 ప్రారంభంలో గాని జరుగుతాయని, దేశీయ వ్యవహారాల మంత్రి శ్రీ జకీర్ హుస్సేన్ నిన్న రాత్రి చిట్టగాంగ్‌లో చెప్పారు.

రాజ్యాంగ నిర్ణయ సంఘం వచ్చే మార్చినాటికి తమ నివేదికను అధ్యక్షునికి సమర్పిస్తుందని 1961 ఆఖరుకల్లా రాజ్యాంగం ఖరారవుతుందని, అది అయినవెంటనే ఎన్నికలు జరుగుతాయని ఆయన అన్నారు.

పూవు మీ అదృష్టం చెప్పగలదు

మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదిన్నీ, మీ పరిస్థితి పర్యవసరించిన్నీ మీరు తెలుసుకోనగోరినట్లయితే ఒక పోస్టు కార్డుపై మీకు యిష్టమగు ఒక పువ్వు పేరున్నూ, మీరు వ్రాయు తేదీ, వేళ వివరములున్నూ, మీ పరిస్థితిని చిరునామాయున్నూ వెంటనే వ్రాసి పంపండి. జ్యోతిశాస్త్రము లోని రహస్య గణితము మూలముగా మేము గుణించి, మీరు కార్డు వ్రాసిన తేదీ లగాయతు 12 మాసములలోని మీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవిత మార్గము, ఏ

మద్రాసులో జలప్రళయం



హంటర్ రోడ్ నద్ద హార్బర్ బిడ్జ్ సమీపంలోని జలమయమైన స్థలం.



త్యాగరాయనగర్‌లోని రోడ్లు దృశ్యం.

పార్టీ విధానం గండ్లు పడిన నావ లాంటిది

రాజకీయాల్లో ప్రవేశించనని జయప్రకాశ్ నారాయణ్ ప్రకటన

పాట్నా, నవంబర్ 12: ప్రస్తుత ప్రభుత్వ పార్టీ విధానము ప్రజల వాంఛలను నెరవేర్చలేక పోవడమే నమ్మకతో తిరిగి రాజకీయాల్లో ప్రవేశించనని నేను స్వయంగా ప్రకటించాను" అని శ్రీ జయప్రకాశ్ నారాయణ నేటి రాత్రి ఇక్కడ బహిరంగ సమావేశంలో చెప్పారు.

శ్రీ జయప్రకాశ్ నారాయణ ఇంకా యిలా అన్నారు: రాజకీయాల్లో తిరిగి ప్రవేశించాలని నేను కలలోకూడా అనుకోలేదు. నేను రాజకీయాల్లో చేరదలచానన్న వార్తలు ఆధారరహితాలు.

నేను ప్రజా సోషలిస్టుపార్టీ నుండి తప్పుకోవటానికి కృషిలాని పార్టీలో ఉండటానికి ఏమీ సంబంధములేదు. రాజకీయపార్టీలో చేరనని కృపలా నీ కల్లడిండడం సంతోషదాయకము. నేడు కులవర్గతత్వాలు, అవినీతి కాంగ్రెసులోనే కాకుండా ప్రతిపక్షాల్లో కూడా ప్రవేశించాయి. "వర్గతత్వము వ్యక్తిగత ఎరోధాలు కాంగ్రెసులో కొనసాగితే కాంగ్రెసు నన్ను రద్దు చేయాల్సి వస్తుందని" ప్రధాని నెహ్రూ ఇటీవల విసుగుపుట్టి ప్రకటించారు.

రాజకీయపార్టీలను సక్రమపద్ధతిలో పెట్టేందుకు ప్రధాని చేతిలో మంత్రిదండ మేమీ లేదు

పార్టీ విధానమనే ఓడకు రంధ్రాల వంటి లోపాలు చాలా వున్నవి. గనుక ఆ ఓడ మునుగుతున్నది. ఓడలోవున్న సభ్యులుకూడా దానితోపాటు మునిగి పోవుచున్నారు.

71 వ జన్మదినాన నెహ్రూకు అపూర్వ కానుక

జాన్‌గల్, నవంబర్ 12: ప్రధాని నెహ్రూ 71 వ జన్మదినోత్సవ సందర్భంగా పంజాబ్ ఒక అపూర్వ బహుమతి సమర్పిస్తోంది.

భాక్రా ఆనకట్ట వామ పార్శ్వాన నిర్మింపబడిన బ్రహ్మాండమైన జలవిద్యుదుత్పాదక యంత్రానికి ప్రధాని జన్మదినమయిన నవంబర్ 14-న పంజాబ్ గవర్నర్ శ్రీ గాడ్గిల్ ప్రారంభోత్సవం చేస్తారు.

పెట్టె ఆకారంలో నిర్మింపబడి, భూకంపాలకు కూడా చలించని 7 అంతస్తుల భవనంలో అమర్చబడిన యీ జల విద్యుద్గ్రత్పాదక యంత్రం లాంటి యంత్రాలను మరికొన్నింటిని ఈ భవనంలో ఏర్పాటుచేస్తారు

ఈ యంత్రాగారం ఆసియాలోకల్లా పెద్దది.

ఏజన్సీ ప్రాంతాలలో కాఫీవగైరా తోటలు

8 లక్షల రూపాయలు ఖర్చుతో ఆంధ్రప్రభుత్వ కొత్తపథకం

హైదరాబాద్, నవంబర్ 12: తూర్పుగోదావరి, విశాఖపట్నంజిల్లాలోని మన్యప్రాంతాలలో కాఫీతోటలు పెంచటానికి ఒకపథకాన్ని ఆంధ్ర ప్రభుత్వం మంజూరుచేసిందని నేడు అధికారికంగా తెలియవచ్చింది. కేంద్ర ప్రభుత్వ సహకారంతో నిర్వహింపబడగల ఈ పథకానికి ఎనిమిదిలక్షల రూపాయలు ఖర్చుకాగలదు.

మన్య ప్రాంతాలలో ముఖ్యంగా కాఫీతోటలను విస్తృతంగా పెంచాలనీ, ఆ తరువాత యాలకులు, అనాస, మిరియాల తోటలనుకూడా పెంచాలనీ రాష్ట్రప్రభుత్వం గతంలో నిశ్చయించింది. ఆ నిర్ణయాని కనుగుణంగా ఈ పథకం మంజూరుచేయబడింది.

1961 జూలై నెలలో 170 ఎకరాలలో కాఫీతోటలు పెంచుతారు. విశాఖ జిల్లాలో 120 ఎకరాలలోనూ, తూర్పుగోదావరి జిల్లాలో 50 ఎకరాలలోనూ ఈ తోటలు వేస్తారు. 1962 జూలైలో నుంచి రెండువందల ఎకరాలలో కాఫీ తోటల పెంపకం ప్రారంభమౌతుంది.

ఆగ్రా ఆంధ్ర విజ్ఞానసమితి

ఆగ్రా, నవంబర్ 12: ఆగ్రాలోని సుమారు 800 మంది ఆంధ్రులు ఈ నెల ఎనిమిదవ తేదీన "గోపీబాగ్"లో సమావేశమై ఆగ్రా ఆంధ్ర విజ్ఞానసమితిని స్థాపించుకున్నారు. ఇక్కడి ఆంధ్ర ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఇతర పెద్దలు కుటుంబ సమేతంగా ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఆంధ్రుల సంస్కృతిని, సారస్వతాన్ని, లలిత కళలను ప్రోత్సహించడం యీ సమితి ప్రధానలక్ష్యం. దానికి గౌరవాధ్యక్షులుగా యు. పి. గవర్నరు శ్రీ బూర్గుల రామకృష్ణరావుగారిని కోరాలని నిర్ణయించుకున్నారు.

సమితి అధ్యక్షులుగా శ్రీ పి. ఆర్. రావు, ఉపాధ్యక్షులుగా శ్రీ కె. వి. వై. శాస్త్రి, కార్యదర్శిగా శ్రీ విఠల్ రావు, సంయుక్త కార్యదర్శులుగా యస్. సూర్యచంద్రరావు, శేషగిరిరావు, సభ్యులుగా శ్రీయుతులు పి. వాసుదేవరెడ్డి, ప్రసాద్, భారి, జి. ఆర్. కె. రావు, పార్థసారథి, శ్రీమతి సత్యమూర్తిగార్లను ఎన్నుకున్నారు

ఆటల పోటీలు, వ్యాయామ, నాటకాలు పాటకచేరీలతో సభ జయప్రదంగా ముగిసింది.

బేబీ టాక్సీ ఓనర్ల రిట్ పిటిషన్

హైకోర్టు త్రోసివేత

మద్రాసు, నవంబర్ 8: ముంబాయిలుగా 4 గురు ప్రయాణం చేసేందుకు వీలుగా ఏర్పాటు చేయవలసిందని 'బేబీ టాక్సీ' యజమానులను ఆదేశిస్తూ 1960 ఏప్రిల్ 28-న ప్రభుత్వం చేసిన ఉత్తర్వును సవాల్ చేస్తూ బేబీ టాక్సీ యజమానుల తరఫున దాఖలు చేసిన రిట్ పిటిషన్‌ను నేడు మద్రాసు హైకోర్టు త్రోసిపుచ్చింది.

ఉత్తర్వు ప్రకారం 4 గురిని తిప్పకూర్చో బుట్టకోవాలని నిర్బంధం మేమీ లేదన్న ప్రభుత్వ వివరణను హైకోర్టు అంగీకరించింది.

'విక్రయం పన్ను సమస్యను విశాలదృష్టితో పరిశీలించాలి'

భారత వాణిజ్యమండలి సమాఖ్య అధ్యక్షుని విజ్ఞప్తి

మద్రాసు, నవంబరు 13: "పంపిణీ మామూలు వర్తకుల ద్వారా జరగాలనే సిద్ధాంతమును భారత వాణిజ్య మండలుల సమాఖ్య తీర్మానాల ద్వారాను, ఇతర మార్గాల ద్వారాను బలపరిస్తూనే వుంది. పంపిణీ విషయంలో పరిశ్రమలు, వాణిజ్యము ఒకదాని కొకటి అనుబంధముగా జరగాలని సమాఖ్య భావిస్తున్నది" అని భారత వాణిజ్యమండలుల సమాఖ్యఅధ్యక్షుడు శ్రీ మురుగప్ప చెట్టియార్ చెప్పారు.

శ్రీ చెట్టియార్ నిన్న సాయంత్రం ఆంధ్ర వాణిజ్యమండలిలో తాము, సమాఖ్యసంఘ సభ్యుల గౌరవార్థముఏర్పాటు అయిన సత్కారసభలో మాటలాడుతూ భారత ప్రభుత్వమువారు విక్రయంపన్ను సమస్యను విశాల దృష్టితో పరిశీలించవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాలను కోరుతున్నారని తెలియజేశారు.

"ఈ మాత్రమైనా సమాఖ్య కృషివల్లనే జరుగుతోంది. ఏతే కొన్ని రాష్ట్రాలు ప్రస్తుతపు పద్ధతే బాగుందని భావించటం వలన చిక్కుగా వుంది. దీనిని హ్రస్వదృష్టి అనకతప్పదు. కొద్దిరోజుల్లో సమాఖ్య ఈ విషయంలో ఒక కరపత్రము తయారుచేసి భారత ప్రభుత్వము, రాష్ట్ర ప్రభుత్వాలు, శాసన సభ్యులకు పంపదలచింది" అని శ్రీ చెట్టియార్ తెలియజేశారు.

ఆంధ్రవాణిజ్య మండలి అధ్యక్షుడు శ్రీ వి. ఎంటెగుమానార్ చెట్టి స్వాగతము చెప్పుతూ కూలీల విషయంలో ప్రాంతీయ తేడాలను గమనించవలసిందిగా మజూరీల నిర్ణయ సంఘాలకు సూచించటం అవసరం అనీ, త్రైపక్ష సమావేశంలో మజూరీల విషయంలో సూతన విధానమును రూపొందించటం అవసరమని అన్నారు. సమానా విక్రయం పన్ను శాసనమును తిరుగూడ చేసేటట్లు కేంద్రానికి విజ్ఞప్తి చేయవలసిందిగా ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం చట్టసభలను కోరాలని శ్రీ ఎస్. వంకట రంగం వందనము అర్పించారు.

హోటల్ పనివారి కనీస వేతనాలు

కేరళప్రభుత్వ ఉత్తరువు

త్రివేంద్రం, నవంబర్ 12: హోటళ్లు రెస్టారెంటులతో సహా అన్ని దుకాణాల లోనూ, వాణిజ్యసంస్థలలోనూ పనిచేసే వారందరికీ కనీసవేతనాలను నిర్ణయిస్తూ కేరళ ప్రభుత్వం నేడు ఉత్తరువులు జారీచేసింది.

1961 జనవరి 1 నుండి ఈ కనీసవేతనాలు అమలులోకి వస్తాయి.

వ్యాపార సంస్థలలోని గుమాస్తాలను నాలుగువర్గాలుగా విభజించారు. వీరి కనీసవేతనాలు 65, 50, 45, 40 రూపాయలుగా నిర్ణయించబడింది. మేనేజర్లను ఒకటవ తరగతిలోనూ, నౌకర్లను నాల్గవ తరగతిలోనూ చేర్చటం జరిగింది.

ఉద్యోగులకు భోజనాలవసతికల్పించే హోటళ్లు రెస్టారెంటుల విషయంలో మేనేజర్లు, వంటవారూ ఒకటవ గ్రేడులో చేర్చబడినవారి 80 రూపాయలు కనీస వేతనం తీసుకుంటారు.

బంట్రోతులు, క్లీనర్లతో సహా మూడవగ్రేడు ఉద్యోగులకు 20 రూపాయలు కనీస వేతనంగా నిర్ణయించబడింది.

ఇనుము ఉక్కు, దంతపు పనిముట్ల వ్యాపారాలలో పనిచేసేవారికి దినకూలీ నిర్ణయించబడింది. గొడుగుల ఫ్యాక్టరీలలో పనిచేసేవారికి పనినిబట్టి కూలీలు నిర్ణయించబడ్డాయి.

హోసూరులో ప్లేగు: ఇద్దరి మృతి

సేలం, నవంబరు 10: హోసూరు తాలూకాలో దేవిచెట్టిపల్లి, పలవనపల్లి, కొలదాసపురంలో ప్లేగు వ్యాధి ప్రారంభమైంది. సేలం జిల్లా కలెక్టరు హోసూరు తాలూకాను ప్లేగువ్యాధి వున్న ప్రాంతిముగా ప్రకటించారు.

ఇంతవరకు 4 గురికి ప్లేగు తగిలి ఇద్దరు మరణించారు. 7,416 మందికి ప్లేగు నిరోధకమందు ఇచ్చారు.

విద్యార్థులలో అశాంతి, అవిధేయత

విద్యాలయాధికారుల బాధ్యతలను గురించి చింతామణి దేశ్‌ముఖ్ ప్రసంగం

ఆగ్రా, నవంబర్ 12 దేశంలోని విద్యార్థులలో విపరీతమైన అశాంతి నేడు కనుబడ్తున్నదనీ విద్యార్థుల కష్టనిష్ఠురాలు వెంటనే తొలగించటానికి అధికారులు హృదయపూర్వకంగా పూనుకుంటే ఈ పరిస్థితిని తొలగించవచ్చునని యూనివర్సిటీ గ్రాంట్స్ కమీషన్ అధ్యక్షులు శ్రీ సి. డి. దేశ్‌ముఖ్ నేడు అన్నారు

ఆగ్రా విశ్వవిద్యాలయ స్నాతకోపన్యాసంచేస్తూ శ్రీ దేశ్‌ముఖ్ కళాశాల పరిపాలనా వ్యవస్థవారు విద్యార్థులను అధ్యాపకుల స్వంతిపర్యవేక్షణలకు ఒప్పచెప్పటం మొదలైన పద్ధతులద్వారా క్రమశిక్షణను పెంపొందించ వచ్చునని అన్నారు

'భారత విద్యార్థిలో దోషాలు ఉండవచ్చు అయినా సాధారణంగా అతడు సత్ప్రవర్తనుడు. దేశంలోని విద్యార్థులు తిరుగబడవప్పుడు మనం ఈ విషయం విస్మరించరాదు విద్యార్థుల కష్టనిష్ఠురాలు త్వరగానూ, పరిగానూ పరిష్కారం కావటంలేగు పరీక్షలలో ఉత్తీర్ణులు కావటమే మన విద్యార్థులలో అధికసంఖ్యాకుల లక్ష్యం అంతేగాని క్రమశిక్షణా రాహిత్యం కాదు విద్యావిధానాన్ని అభివృద్ధి చేయటం విద్యాలయాధికారుల విధి కాని అలాంటి శీఘ్రాభివృద్ధి కార్యక్రమం అమలు జరుగటం లేదనే కారణంగా విద్యార్థులు ప్రత్యేక చర్యలకు పూనుకోకూడదు క్రమశిక్షణకు భంగం కలిగించినవారిని వెంటనే కఠినంగా శిక్షించాలి రాజకీయపక్షాలు ఈ వ్యవహారాలలో జోక్యం కలిగించుకోకూడదు" అని శ్రీ దేశ్‌ముఖ్ అన్నారు

"రైతుకు మంత్రి పదవి అనవసరం"

నిడుబ్రోలు సన్మానసభలో రంగా ఉదాటన

నిడుబ్రోలు నవంబరు 12, భారతి స్వతంత్ర పార్టీ అధ్యక్షులు శ్రీ ఎన్. జి. రంగా షష్టి పూర్తి ఉత్సవ సందర్భంలో ఆయన జన్మస్థలమైన ఈ గ్రామంలో స్థానిక పి. బి. కళాశాలలో సన్మానసభ జరిగినది సభకు శ్రీ పి. బుచ్చివాయుడు అధ్యక్షత వహించారు కళాశాల ప్రాంగణంలో విద్యార్థి విద్యార్థినులు, అధ్యాపకవర్గం, ప్రిన్సిపాలు బ్యాండు మేళములతో శ్రీ రంగా దంపతులకు స్వాగతమిచ్చారు

విద్యార్థిని కుమారి ఏ. సత్యవతి జాతీయ గీతాలాపనతో సభ ప్రారంభమైంది ప్రిన్సిపాలు శ్రీ జి. వి. సుబ్బరామయ్య సన్మానితులకు, ఆహ్వానితులకు, స్వాగత వచనాలు పలికారు

అనంతరం శ్రీ యుతులు బుచ్చివాయుడు, పసుపులేట బాలేశ్వరావు, దరుపూరి వీరయ్య ప్రభృతులు రంగా దంపతుల సుగుణాలను గురించి ప్రసంగించారు

కళాశాల విద్యార్థిని కుమారి విపుష్ప శ్రీమతి భారతిదేవి పైరచించిన పుస్తకాన్ని శ్రీ భారతీదేవికి సమర్పించగా విద్యార్థి బృందం తరఫున పంచరత్నాలు చదివారు విద్యార్థి అధ్యాపకుల తరఫున శ్రీ రంగాగారికి, సన్మాన పత్రం సమర్పించారు

బాపట్ల తాలూకా స్వతంత్ర పార్టీ కార్యకర్త శ్రీ ఘంటా కృష్ణారావు, పాములపాటి బుచ్చివాయుడు రంగా దంపతులను నూతన వస్త్రాలతో సత్కరించారు శ్రీ అంకయ్య చేతితో గీసిన రంగా చిత్రపటాన్ని బహూకరించారు సత్కారానికి సమాధానమిస్తూ శ్రీ రంగా ఇలా అన్నారు

"నామీద చాలా మందికి కోపం ఎందువల్ల ఈయన మంత్రి కాకుండా వుండాలి అని ఇది వాలోని లోపమే నని నా మిత్రుల విశ్వాసము నేను ఎన్నడూ చెప్పని విషయం ఈవాడు చెపుతున్నాను నా దగ్గరకు 'మంత్రి పదవి' రాలేదని మీరు అనుకోవద్దు గాంధీజీ వుండంగానే వచ్చింది క్లార్కు శేషులు పటేల్ ద్వారాకూడా వచ్చింది ఆ తరువాత ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి కావాలని నా మిత్రులు చాలామంది ప్రయత్నం చేశారు నేను మంత్రిపదవి అంగీకరించడానికి ఢిల్లీ పోయిన సమయంలో శ్రీమతి భారతీ దేవి అడ్డు పడింది మంత్రి పదవంటే మీ రనుకున్నంత పెద్దదికాదు

నా శిష్యులు మంత్రులైనారు మేము పుభయులం ఆనందపడ్డాం నా అభిప్రాయంలో 'రైతుకు మంత్రిత్వం' అనవుపరం 'రాజ్యాంతే నరకం ధ్రువం' అన్న ఆర్యోక్తి మీ కందరికీ తెలుసు "నాకీ భావన కలగడానికి కారణం మా అమ్మ మంగమ్మ" (స్వ వి)

ఆఫ్రికాకు కొలంబో ప్రణాళిక

సమితి ఆహార సంస్థ డైరెక్టర్ జనరల్ సూచన

రోం, నవంబర్ 11 అంతర్జాతీయ వ్యవసాయ ఆహారసంస్థ డైరెక్టర్ - జనరల్ డాక్టర్ బినయరంజన్ సేన్ నేడిచ్చట మాట్లాడుతూ ఆఫ్రికా ఖండానికి కొత్తరకం కొలంబో ప్రణాళిక కావాలన్నారు. ఆసియాలో అమలు జరుగుతున్న కొలంబో పథకం కంటె విభిన్నమైనదిగాను, పూర్తి అంతర్జాతీయ సహకారంతో కూడినదిగాను వుండాలని కూడా అన్నారు.

కాశ్మీరు మంచు ప్రాంతాల్లో జనాభా

పురుషులకంటే స్త్రీలు తక్కువ

న్యూఢిల్లీ, నవంబరు 8: జమ్మూ, కాశ్మీరు రాష్ట్రంలోని హిమావృత ప్రాంతాలు లే, పోలీ తిహాశీళ్ళలోనూ, పూంచ్ జిల్లాలోను జనాభా లెక్కల సేకరణ పూర్తి అయింది.

తాత్కాలిక గణాంకాలను బట్టి, 1,02,680 మంది జనాభా వున్నట్లు తేలింది. ఈ మూడు ప్రాంతాలలో కూడా పురుషులకంటే స్త్రీలు తక్కువగా వున్నారు. స్త్రీలు 49,752 మంది పురుషులు 52,928 మంది వున్నారు. ఇందులో అక్షరాస్యులు స్త్రీలు 871, పురుషులు 6,611 మంది వున్నారు.

లండన్‌లో భారత కాంగ్రెస్ ప్రతినిధులు

న్యూఢిల్లీ, నవంబరు 9: పంజాబ్ ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు సర్దార్ దర్బారాసింగ్, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు సంఘ ఉపాధ్యక్షులు శ్రీ మీర్ అహమద్ అలీఖాన్, మహారాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెసు కార్యదర్శి శ్రీ రాజారాం ఎ. పాటిల్, అఖిలభారత కాంగ్రెస్ సంఘ విదేశవ్యవహారాలశాఖ కార్యదర్శిని కుమారి సుశీల్ ముఖర్జీ నిన్న బ్రిటన్ చేరుకున్నారు. కామన్వెల్త్ సంబంధాల కార్యాలయ అతిథులుగా వీరు వెళ్లారు. పాటు బ్రిటన్‌లో పర్యటిస్తారు

దేవనీ మరణం ఫలితంగా ఏర్పడిన ఖాళీకి ఈ నెల 17 న జరిగే ఉపఎన్నిక పద్ధతిని వీరు పరిశీలిస్తారు.

ఇంక్ అనకండి... క్వింక్ అనండి

క్వింక్ కలక్కపోతే పొట్టి X మీ గలిగియున్న పెద్ద పెన్నులు మీ పెన్నుకు అర్హతలేదు 2 బిళ్ళ పొడ్డుతో పోర్ పరోదక స్టాకింగ్‌గాం పేపంలో అరడజేనంలో కొనుగోలుచేయవారు

పెర్‌పార్క్ కంపెనీ (ప్రైవేట్) గిండీ, మద్రాసు 15

సుప్రసిద్ధ పార్కర్ 51 పెన్నులు తయారుచేసే ఫౌంటెన్ కంపెనీ ఉత్పత్తి

అజీర్ణ బాధను మీ వ్యాపారానికి అడ్డు రానియ్యకండి

హ్యూలెట్స్ మిక్‌శ్చర్

భోజనానంతరం అజీర్ణాన్ని నివారిస్తూ

కలిగే కడుపు నొప్పిని పూర్తిగా పోగొడుతుంది

కడుపులో మంటపుట్టి అల్లుముంటుంది రక్తంలో కడుపు నొప్పిని అది శీఘ్రంగా తగ్గిస్తుంది. ఇప్పటి వరకు 80 సంవత్సరాలు వాక్తులు విపరీతము చేస్తున్నారు

వల్లంతా వల్లంతా కడుపునొప్పులనుకూడా హ్యూలెట్స్ మిక్‌శ్చర్ దివ్యంగా నివారిస్తుంది

అజీర్ణ విరేచనాలకు వల్లమందు కలదిక హ్యూలెట్స్ మిక్‌శ్చర్ వాడండి

ఏ జి హ్యూలెట్ & సన్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్
86/A నైనియప్పనాయక్ స్ట్రీట్ మద్రాసు-3

BWT C/H 1126

తక్కువ సంతానం...చక్కటి సంసారం

జంషెడ్‌పూర్‌లో టాటా వంద పనివారి ఇల్లాళ్ల బాలామంది సాయంత్రం పూట బయలుదేరి క్రమాతి శీఘ్ర సంక్షేమ కేంద్రాలకు వెళ్తారు టాటా స్టీల్ వంద ఇటువంటి కేంద్రాలు ఏడింటిని నడుపుతోంది కుటుంబ నియంత్రణ నియమంలో శిక్షణ పొందిన సంహాదార్లు ఈ కేంద్రాలకు వచ్చే ఇల్లాళ్లకు కుటుంబ నియంత్రణ ప్రయోజనాలను తెలియచెబుతారు ముందు దూపు లేకుండా పిల్లల్ని కనడంవల్ల రాగల ఇబ్బందులను దురవస్థలను వివరించి వంశానం పరిమితంగా ఉండేట్లు చూసుకునే మార్గాలు చూపి సంతానని నిరోధక సాధనాలను ఇస్తారు వాటిని వారం తీసుకోకుండా, తయారు చేయడానికి అయిన ధరకే ఇస్తారు ఇలాటి వంధా కేంద్రాలను ఇంకా మరికొన్నిటిని వెంకొబ్బుతున్నారు వంశాన నిరోధానికి తోడ్పడే మాత్రలను భారీ ఎత్తున ప్రయోగించడం 1959 నుండి పొగిస్తున్న మొట్టమొదటి కేంద్రం జంషెడ్‌పూర్‌లోనిదే

ఈ కార్యక్రమంలో పురుషులకు శస్త్ర చికిత్స ద్వారా సంతాన నిరోధం చేయడం ఒక ముఖ్యాంశం జంషెడ్‌పూర్‌లో కుటుంబ నియంత్రణ ఉద్యమ వ్యాప్తికై గట్టిగా కృషి చేస్తున్నవారిలో అగ్రగణ్యుడైన డా॥ హర్బాన్స్‌లాల్ ఆధ్వర్యాన ఈ కార్యక్రమం 1951 నుండి నిర్వహిస్తున్నారు డా॥ లాల్ లండన్‌లోని రాయల్ కాలేజ్ ఆఫ్ సర్జన్స్‌లో పట్టభద్రుడు అనుభవశాలి కుటుంబరక్షణ ఆయన చేతిమీదుగా 475 అపరేషన్లు జరిగి వచ్చలితాలను ఇచ్చాయి.

కట్టు తప్పి పట్టుమన్లాల్లకుండా పెరిగిపోయే జనాభాను అదుపులో చేయాలన్న భారతీయ లక్ష్యానికి అనుగుణంగా టాటా వంద జంషెడ్‌పూర్‌లో వంతాన నియంత్రణ కార్యక్రమాన్ని మార్గదర్శకంగా నిర్వహిస్తోంది జంషెడ్‌పూర్‌లో పారిశ్రామిక వ్యవస్థ జీవనాధారమేకాదు - జీవన విధానంకూడా

జంషెడ్‌పూర్
ఉక్కు నగరం

The Tata Iron and Steel Company Limited

TIN 4613

వీటిని కలిగించును

పనుచిగుళ్ల ఆరోగ్యమును
పండ్ల దృఢత్వమును
దుర్గంధరహిత ఊపిరిని

ఫోర్‌హాన్స్ టూత్‌పేస్టును వాడి మీ పండ్లు మెరిసే తెల్లగాను

ఆరోగ్యవంతమైన దృఢంగాను వున్నందుకు గర్వించండి.

ఇటీవల ఆవిష్కరించిన ఫోర్‌హాన్స్ మెరిసే పిండివస్తు, పోటీకాలంలో, భారత దేశమందలి అన్ని ప్రాంతాలనుంచి ఫోర్‌హాన్స్ టూత్ పేస్టుయొక్క అమోఘమైన విలువను ప్రశంసించుచున్నట్టి అనేక యోగ్యతా పత్రికలు వచ్చినవి. ఆశ్చర్యమేమీ లేదు... ఎందుచేతనగా ఫోర్‌హాన్స్ ఒక్కటే పనిచిగుళ్లకోసం డాక్టర్. ఆర్. జె. ఫోర్‌హాన్ గారి ప్రత్యేక ఔషధ పదార్థమును గలిగియున్న టూత్‌పేస్టు, ఫోర్‌హాన్స్ టూత్‌పేస్టు వసంగుళ్ల ఆరోగ్యమును, పండ్ల దృఢత్వమును, దుర్గంధరహిత ఊపిరిని పనుకూర్చును. ఫోర్‌హాన్స్ టూత్‌పేస్టు వాడి మీ పండ్లు మెరిసే తెల్లగాను, ఆరోగ్యవంతమైన దృఢంగాను వున్నందుకు గర్వించండి.



ఫోర్‌హాన్స్ - పరంత పైద్యునిచేత నిర్మిరచబడిన టూత్ పేస్టు

Geoffrey Manners & Co. Private Ltd

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd, by S Radha Krishna, at The Andhra Patrika Press, 6 & 7Thambu Chetty Street, Madras-1. Editor: Sambhu Prasad Phone. Madras2544 & 21747 Hyderabad 5703